ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
సోమవారం 18 ఆగస్టు 2025 | 5





వెళ్లిరా.. కన్నయ్యా!

కృష్ణాష్టమిని శనివారం ఊరూవాడా ఘనంగా చేశారు.. దీనిలో భాగంగా పలువురు జైన్‌లు రాధాకృష్ణుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఆదివారం పలు విగ్రహాలు ఊరేగింపుగా తీసుకొచ్చి పుష్కరఘాటలో నిమజ్జనం చేశారు.
- ఫొటోగ్రాఫర్- రాజమండ్రి



రైతు ర్యాలీ

చినుకులు పడుతున్నా రైతులు చలించలేదు.. జై చంద్రబాబు నినాదాలతో హోరెత్తించారు.. రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆధ్వర్యంలో కడియం నుంచి రాజమహేంద్రవరం కోటిపల్లి బస్టాండ్ వరకూ ఆదివారం వందలాది ట్రాక్టర్లపై అన్నదాత సుఖీభవ ర్యాలీ నిర్వహించారు. అటుగా వెళుతున్న మంత్రి లోకేశ్ ర్యాలీని చూసి ఆగి ఎమ్మెల్యే గోరంట్ల కాసేపు ఇలా ముచ్చటించారు.. శెహబాస్ అంటూ కితాబిచ్చారు..

8



వీడ్కోలు సార్

పాలకొల్లు పర్యటన ముగించుకుని స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి నారా లోకేశ్ ఆదివారం మధ్యాహ్నం మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్నారు.. ఈ మేరకు కలెక్టర్ ప్రశాంతి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సతీమణి వెంకటలక్ష్మి, రుడా చైర్మన్ బీవీఆర్ చౌదరి, ఆదిరెడ్డి అప్పారావు పుష్పగుచ్ఛాలు ఇచ్చి వీడ్కోలు పలికారు. - కోరుకొండ

8

చినుకు.. వణుకు!

నేడు అతి భారీ వానలు



ఆదివారం వర్షానికి రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద నిలిచిన వాన నీరు..

- వాతావరణ శాఖ హెచ్చరిక
- ఆదివారం తెరిపివ్వని వాన
- 128.4 మి.మీ వర్షపాతం
- వాయుగుండంగా అల్పపీడనం
- నేడూ,రేపు భారీ వర్షాలు

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : వరుణుడు వదలడం లేదు.. గత మూడు రోజులుగా జిల్లాలో ఏదో ఒక ప్రాంతంలో వర్షాలు పడుతూనే ఉన్నాయి. వాతావరణంలో కూడా బాగా మార్పువచ్చింది. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉంటుంది. నిన్నటి మొన్నటి వరకూ భానుడు భగభగలాడిపోయాడు. వరుణుడు రాకతో వాతావరణం చల్లబడడంతో నగర జనాభా ఊపిరిపీల్చుకుంటుండగా.. పల్లె జనం మాత్రం ఆందోళనగా ఉన్నారు. జిల్లాలో ఆదివారం ఉదయం నుంచి వర్షం కురుస్తూనే ఉంది. దక్షిణ ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న అల్పపీడన ప్రభావంతో తెల్లవారుజాము నుంచి ఏకధాటిగా వర్షం జిల్లావాసులను వణికించింది. ఆదివారం సాయంత్రం వరకు వాన పడుతూనే ఉంది. ఉదయం నుంచి కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. దక్షిణ ఛత్తీస్‌గఢ్, పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో కోస్తా జిల్లాలో కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సోమవారం మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. ఈనెల 23న బంగాళాఖాతంలో ఇంకో అల్పపీడనం ఏర్పడుతుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆగస్టు నెలలో భారీ వర్షాలు పడే సూచనలు కనిపిస్తున్నాయి. రాగల 48 గంటల్లో భారీ వర్షాలు, అతి భారీ వర్షాలు ఏ జిల్లాలో కురుస్తాయో ప్రకటించి గ్రీన్, ఆరెంజ్, రెడ్ జోన్లుగా విభజించారు. ఈ నెల 15వ తేదీ నుంచి వర్షాలు పెరిగిన నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లా ఆరెంజ్‌జోన్‌గా ఉంది. సోమవారం భారీ నుంచి అతిభారీ వర్షాలు పడతాయని సమాచారం. జిల్లాలో 115.6 మి.మీ నుంచి 204.4 మి.మీ వర్షపాతం నమోదయ్యే అవకాశాలుంటాయి. జిల్లాల విభజన నేపథ్యంలో పశ్చిమ గోదావరి జిల్లా లోని మూడు నియోజకవర్గాలు తూర్పు గోదావరి జిల్లాలో కలిశాయి.. పశ్చిమ కూడా రెడ్ జోన్ పరిధిలో ఉండడంతో అక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది.అన్ని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. అయితే కలెక్టరేట్ నుంచి వాతావరణ సమాచారం సక్రమంగా అందడలేదు.సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనిపై కలెక్టర్ ప్రశాంతి ప్రత్యేకంగా దృష్టి సారించాల్సి ఉంది.



రాజమహేంద్రవరంలో చిత్తడి..చిత్తడిగా రోడ్డు

ఆదివారం వర్షపాతం ఇలా..

తూర్పుగోదావరి జిల్లాలో ఎడతెరపిలేని వానలు పడుతున్నాయి.జిల్లావ్యాప్తంగా 12 మండలాల్లో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు వర్షం కురిసింది.అత్యధికంగా రాజానగరం మండలంలో 48.4 మి.మీలు, అత్యల్పంగా కడియం మండలంలో 0.2 మి.మీ వర్షం కురిసింది.మిగిలిన మండలాల్లో ఒక మోస్తరు నుంచి జల్లులుగా వర్షం పడింది. కోరుకొండ మండలంలో 46.4 మి.మీ, తాళ్ళపూడి 12.4 మి.మీ, సీతానగరం 5.2 మి.మీ,గోకవరం 4.6 మి.మీ, కొవ్వూరు 3.2 మి.మీ, రాజమహేంద్రవరం రూరల్ 2.4 మి.మీ, గోపాలపురం 2.2 మి.మీ,రాజమహేంద్రవరంలో 1.8 మి.మీ, రంగంపేట 1.0 మి.మీ, బిక్కవోలు 0.4 మి.మీల వర్ష పాతం నమోదైంది.ఈ నెల 19వ తేదీ వరకు మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు సంస్థ తెలిపింది.



చినుకమ్మా.. ఆగమ్మా

అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

రాజమహేంద్రవరం రూరల్, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): వచ్చే 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరం లో కేంద్రీకృతమైన అల్పపీడనం, పశ్చిమ వాయువ్య దిశలో వాయుగుండంగా మారే అవకాశం ఉందన్నారు. జిల్లాలో వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా కంట్రోల్ రూమ్‌లు అందుబాటులో ఉంటాయని.. ఎటువంటి సమస్య వచ్చినా సంప్రదించాలన్నారు.



కిటకిటలాడుతున్న రాజమండ్రి బస్టాండ్

బస్..ఫుల్!



- కిటకిటలాడిన బస్టాండ్లు
- మహిళా ప్రయాణికుల క్యూ
- అన్ని దారులదీ ఇదే పరిస్థితి
- 50 వేల మంది ప్రయాణం
- పెరుగుతున్న ఆక్యుపెన్సీ
- వాడపల్లి స్పెషల్ బస్‌లకు ఫ్రీ
- ప్రభుత్వం నుంచి ఆదేశాలు

రాజమహేంద్రవరం, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : బస్టాండ్‌లు కిటకిటలాడుతున్నాయి.. మహిళలతో నిండిపోతున్నాయి. బస్సులనీ మహిళలకే రిజర్వు చేసినట్టు అయిపోతున్నాయి.. ఎక్కడా సీట్లు ఖాళీ ఉండడంలేదు. స్త్రీ శక్తి పథకం కింద ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ అవకాశం ఇచ్చింది. దీంతో మహిళల్లో ఉత్సాహం పెరిగింది. మూడో రోజుకే మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. ఆదివారం జిల్లాలో ఆర్టీసీకి మహిళలు పోటెత్తారు. బస్సులన్నీ కిటకిటలాడాయి.సాధారణంగా జిల్లాలో రోజుకు 32 వేల మంది మహిళలు ప్రయాణిస్తారనేది అంచనా. కానీ ఆదివారం సుమారు 50వేల మంది వరకూ మహిళలు ఉచిత ప్రయాణం చేసినట్టు అధికారులు చెబుతున్నారు. ఆగస్టు 15వ తేదీ సాయంత్రం నుంచి మహిళలకు స్త్రీ శక్తి పథకం ప్రారంభించారు. మొదటి రోజు 2,345 మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారు. 16న 31,522 మంది ప్రయాణం చేశారు. ఆదివారం అంచనాలకు మించి ప్రయాణికులు పెరిగారు. సుమారు 50 వేల మంది మహిళలు ప్రయాణించినట్టు జిల్లా ఆర్టీసీ అధికారి ఏలూరి సత్యనారాయణమూర్తి తెలిపారు.ఎక్కువగా సీతానగరం, పురుషోత్తపట్నం, కోరుకొండ, గోకవరం, తుని, రాజోలు, అమలాపురం, కొవ్వూరు, తాడేపల్లిగూడెం, తణుకు, ఏలూరు, జంగారెడ్డిగూడెం వైపు వెళ్లే బస్సులన్నీ కిటకిటలాడాయి. ఆదివారం రాజమండ్రి ఆర్టీసీ కాంప్లెక్స్‌లో రద్దీ పెరిగింది. వరుసగా మూడు రోజులు సెలవు కావడంతో బంధువుల ఇంటికి, సొంత ఊళ్లకు, ఇతర పనుల మీద వెళ్లిన వారంతా తిరిగి రావడంతో రద్దీ పెరిగింది. పెళ్లిళ్లు, ఇతర ఫంక్షన్లు కూడా ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు.

కలెక్టరేట్‌కు బస్ కావాలి

రాజమండ్రి హైవేలోని బొమ్మూరులో ఉన్న కలెక్టరేట్‌కు ప్రతీ సోమవారం పీజీఆర్ఎస్ కోసం జిల్లా నలుమూలల నుంచి అనేక మంది ప్రజలు వస్తారు.కానీ వారికి బస్సు సౌకర్యం లేదు. మొదట్లో బస్సులు ఒకట్రెండు నడిపినా సమయపాలన సరిగ్గా లేకపోవడంతో సమస్య అయింది. వేమగిరి వైపు నుంచి కలెక్టరేట్ మీదుగా హైవేలో కొన్ని బస్సులు నడిపితే కడియం, అనపర్తి ప్రాంతాల నుంచి వచ్చేవారికి ప్రయోజనంగా ఉంటుందని ప్రజలు చెబు తున్నారు. నిడదవోలు నియోజకవర్గం వైపు వచ్చే బస్సులు కొన్నయినా బ్యారేజీ నుంచి ధవళేశ్వరం, కలెక్టరేట్ మీదగా నడపితే ఆ ప్రాంత ప్రజలకు సౌకర్యంగా ఉంటుందనే వాదన ఉంది.

ఏజెన్సీ ప్రయాణికులకు మేలు..

జిల్లా నుంచి భద్రాచలం రోజూ 16 సర్వీసులు నడుపుతున్నారు.పాడేరు నుంచి రాజమండ్రి రెండు సర్వీసులు ఉన్నాయి. కానీ అంతరాష్ట్ర సర్వీసులకు ఉచిత ప్రయాణం లేకపోవడంతో ఏజెన్సీ ప్రజలకు ఇది నిరుపయోగంగా మారింది. అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం గమనార్హం.ఒకట్రెండు రోజుల్లో ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నట్టు ఆర్టీసీ జిల్లా అధికారి వైఎస్ఎన్ మూర్తి తెలిపారు.వాడపల్లి స్పెషల్ బస్సులకు ఉచిత ప్రయాణం కల్పిస్తూ శనివారం రాత్రి ప్రభుత్వం ఆదేశాలిచ్చినట్టు చెప్పారు.

ఉగ్ర గోదారి

7



రాజమహేంద్రవరం రోడ్ కం రైలు బ్రిడ్జి వద్ద వరద



పిఠాపురం వ్యూ

పన్నులేనివి.. 1836

పుర ఆదాయానికి భారీగా తూట్లు

ఏ జిల్లాలో నిర్మాణాలెన్ని

- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా 1836 భవనాలకు అసలే పన్నులు విధించలేదని గుర్తించారు. అత్యధికంగా కాకినాడలో 365 నిర్మాణాలు ఉండగా రూ.1.33 కోట్లు ఆదాయాన్ని కార్పొరేషన్ కోల్పోతోంది.పిఠాపురంలో 67 నిర్మాణాలకు రూ.3.65 లక్షలు, పెద్దాపురంలో 148కి రూ.6.72 లక్షలు, గొల్లప్రోలులో 24కి రూ.71 వేలు, సామర్లకోటలో 85కి 1.71లక్షలు, తునిలో 33కి రూ.1.59 లక్షలు, ఏలేశ్వరంలో 51 నిర్మాణాలకు పన్నులు వేయకపోవడంతో 1.55 లక్షల ఆదాయానికి గండిపడింది.
- తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం కార్పొరేషన్ పరిధిలో 457 భవనాలు, నిర్మాణాలకు పన్నులు విధించకపోవడంవల్ల 59.49 లక్షలు, కొవ్వూరులో 70కి రూ.1.74 లక్షలు, నిడదవోలులో 213కి రూ.6.42 లక్షలు ఆదాయాన్ని పుర సంస్థలు కోల్పోయాయి.
- డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మునిసిపాలిటీ పరిధిలో 99 నిర్మాణాలకు పన్నులు వేయకపోవడం వల్ల రూ.6.39 లక్షలు, మండపేటలో 112 నిర్మాణాలకు రూ.6.14 లక్ష లు, రామచంద్రపురంలో 52కి రూ.2.47లక్షలు, ముమ్మిడివరంలో 60 నిర్మాణాలకు పన్నులు వేయకపోవడం వల్ల రూ.1.30 లక్షల ఆదాయానికి గండిపడింది. ఇవి సర్వేలో వెలుగుచూసినవి మాత్రమే. వాస్తవంలో పిఠాపురంలో పన్నులు విధించని నిర్మాణాలు వెయ్యి వరకూ ఉండే అవకాశం ఉంది. కాకినాడ కార్పొరేషన్‌తో పాటు మిగిలిన పట్టణాల్లోనూ అదే పరిస్థితి ఉంది.

పైసలిచ్చుకో.. పనికానిచ్చుకో.. ఇది ఎక్కడైనా పురపాలక సంఘాల సిబ్బంది తీరు.. మాకు పన్ను తగ్గాలండి బాబు అని మునిసిపల్ సిబ్బంది దగ్గరకు వెళితే అదెంత పని అంటారు.. మూమూళ్లు ఇస్తే చేసి పెట్టేస్తారు.. ఇలా పురపాలక సంఘాలు, నగర పంచాయతీలు, కార్పొరేషన్లల్లో ఆస్తి, కుళాయి పన్నుల విధింపు ప్రక్రియ అస్తవ్యస్తంగా ఉంది. ఒక నిర్దిష్ట విధానం లేకపోవడం, అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో ఆదాయానికి భారీగా గండి పడుతోంది. పట్టణాలు, నగరాల్లో వార్డు సచివాలయ సిబ్బంది, మునిసిపల్ అధికారులు, సిబ్బందితో బృందాలు ఏర్పాటు చేసి జీపీఎస్ ఆధారంగా సర్వే నిర్వహిస్తే మరిన్ని లోపాలు వెలుగుచేసే అవకాశం ఉందని విశ్రాంత మునిసిపల్ అధికారులు చెబుతున్నారు.

- పైసలిచ్చుకో.. పన్ను తగ్గించుకో
- ఇంకనూ మారని పుర సిబ్బంది తీరు
- పన్నులు తగ్గించేసి.. అడ్డగోలుగా వేసేసి
- ఇష్టానుసారంగా భవనాల పన్నులు
- నగరాలు, పట్టణాల సర్వేలో వెల్లడి
- ఇది అధికారికంగా బయటపడిన లెక్క
- వాస్తవంలో 10 రెట్లు ఉండే అవకాశం
- 4,200 భవనాలకు పన్నులు తగ్గింపు
- రూ.6 కోట్లకు పైగా ఆదాయానికి గండి

(ఆంధ్రజ్యోతి-పిఠాపురం)

అంతా అడ్డగోలు వ్యవహారమే. నాటి వైసీపీ ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లకు తలొగ్గి పుర అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. కొత్త నిర్మాణాలకు పన్నులే విధించక పోగా అప్పటి వరకూ ఉన్న ఆస్తిపన్నులను సైతం కేటగిరీలు, భవనాల కొలతలు మార్చివేసి పుర ఆదాయానికి గండికొట్టారు.ప్రస్తుతం ప్రత్యేక బృందాలు చేస్తున్న సర్వేలో అధికారులు చేసిన పలు అడ్డ గోలు వ్యవహారాలు బయటపడుతున్నాయి. పన్నులు విధింపు, తగ్గింపువల్ల ఏడాదికి రూ.6 కోట్లకు పైగా పుర ఆదాయానికి గండిపడినట్టు వెలుగుచూడగా పూర్తిస్థాయిలో సర్వే నిర్వహిస్తే 10 రెట్లు పైగా ఉండే అవకాశం ఉంది. సర్వేలు, థర్డ్ పార్టీ అధికారుల బృం దాలు నిర్వహించిన తనిఖీల్లో వెలుగుచూసిన అంశాల ఆధారంగా అప్పుడు పనిచేసిన బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకునేందుకు మునిసిపల్ ఉన్నతాధికారులు సిద్ధమవుతున్నారు.

సిబ్బంది ఇష్టారాజ్యం..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా ఉన్న పురపాలక సంఘాలు, నగర పంచాయతీలు, కార్పొరేషన్లలో గృహాలు, భవనాలు, వాణిజ్య సముదాయాలు, అపార్ట్‌మెంట్ల నిర్మాణం పూర్తి కాగానే వాటిని గుర్తించి రెవెన్యూ విభాగంలోని సిబ్బంది, అధికారులు కొలతలు తీసుకుని పన్నులు విధించాలి. పలు పట్టణాలు, నగరాల్లో ఈ ప్రక్రియ సజావుగా సాగలేదు. చాలా చోట్ల కొత్త నిర్మాణాలను గుర్తించే ప్రక్రియే నిర్వహించలేదు. దీనివల్ల పుర ఆదాయానికి ఏటా భారీగా గండి పడుతోంది.అప్పటికే పన్నులు విధించిన భవనాల కొలతలు తగ్గించి చూపించడం, వాణిజ్య సముదాయాలు, షాపులు ఉన్నా వాటిని నివాసగృహాలుగా చూపించి తక్కువ పన్నులు విధించి చూపారు. ఈ లొసుగులను మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ కార్యాలయంలోని టెక్నికల్ టీమ్ గుర్తించింది.వీటన్నింటి వెనుక అప్పటి వైసీపీ నాయకులు,పుర ప్రతినిధులు ఒత్తిళ్లు ఉన్నట్టు సమాచారం.

అడ్డగోలు తగ్గింపులు

వాణిజ్య భవనాలను నివాసగృహాలుగా చూపించడం, కొలతలు తగ్గించడం, భవన పూర్తి విస్తీర్ణాలు పరిగణలోకి తీసుకోకపోవడం వంటి కారణాలతో భవనాలకు పన్నులు తగ్గించి చూపించినట్లు గుర్తించారు. దీనివల్ల 3032 అన్నిరకాల భవనాలకు సంబంధించి రూ.2.25 కోట్లు ఆదాయాన్ని పుర, స్థానిక సంస్థలు కోల్పోయాయి.దీంతో పాటు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ కార్యాలయంలోని టెక్నికల్ టీమ్ ఆన్‌లైన్‌లో పన్నుల మదింపును పరిశీలించగా 1195 నిర్మాణాలకు విస్తీర్ణం మార్పు లేకుండానే పన్నుల తగ్గించినట్టు గుర్తించారు. దీంతో వీటిపై మునిసిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు, సిబ్బందితో బృందాలు ఏర్పాటు చేసి జంబ్లింగ్ పద్ధతిలో తనిఖీలు చేశారు. ఇక్కడ మరో రూ.1.50 కోట్ల వరకూ తేడాలు గుర్తించినట్టు సమాచారం.



గోదావరి ఉధృతం



రాజమహేంద్రవరం పుష్కర్‌ఘాట్ వద్ద గోదావరి ప్రవాహం

ధవళేశ్వరం వద్ద పెరుగుతున్న నీటి మట్టం
4,84,214 క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల

ధవళేశ్వరం, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. తెలంగాణ పరివాహకంలోని కడెం, శ్రీపాదయల్లంపల్లి ప్రాజెక్టుల నుంచి విడుదల చేసిన వరద నీటితో కాళేశ్వరం, పేరూరు వద్ద నీటి మట్టం పెరుగుతూ గోదావరికి చేరుతుంది. దీంతో తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. ఎగువ నుంచి వస్తున్న వరద నీటిని అంచనా వేస్తూ ధవళేశ్వరం వద్ద కాటన్ బ్యారేజ్ గేట్లను మరింత పైకి ఎత్తి వరద ప్రవాహాన్ని దిగువకు విడుదల చేస్తూ గోదావరి బేసిన్‌ను ఖాళీ చేస్తున్నారు. ఆదివారం సాయంత్రానికి బ్యారేజ్ 175 గేట్లను 1.5మీటర్ల మేర పైకి ఎత్తి 4,84,214 క్యూసెక్కులను సముద్రంలోకి వదిలివేస్తున్నారు. దీంతో గోదావరి నీటి మట్టం 9.80 అడుగులుగా నమోదైంది. డెల్టా పరిధిలో విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల వ్యవసాయ అవసరాలకు నీటి విడుదలను మరింత తగ్గించారు. తూర్పుడెల్టా కాలువకు 1500 క్యూసెక్కులు, మధ్యడెల్టా కాలువకు 200 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టా కాలువకు 500క్యూసెక్కులు చొప్పున 2200క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఎగువన భద్రాచలం వద్ద క్రమంగా పెరుగుతున్న నీటి మట్టం ఆదివారం సాయంత్రానికి 33.70 అడుగులకు చేరుకుంది. నీటి మట్టం మరో 5 అడుగులకు పెరగవచ్చని అధికారుల అంచనా.

తీరం కల్లోలం

కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలంలో లంగర్‌పై బోట్లు



ఉప్పాడ తీరంలో కెరటాలతో కల్లోలంగా ఉన్న సముద్రం

కొత్తపల్లి, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన కారణంగా కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం ఉప్పాడ తీరం కల్లోలంగా మారింది. ఉప్పా డ, అమీనబాద్, మాయాపట్నం, సూరాడపేట, కొత్తపట్నం తదితర తీరప్రాంత గ్రామాల నుంచి వేటకు వెళ్లిన మత్స్యకారులు బోట్లకు సముద్రంలో లంగర్లు వేసి ఒడ్డుకు చేరుకున్నారు. రాత్రికి లేదా సోమ వారం ఉదయానికి తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని మత్స్యకారులు చెప్తున్నారు. ఈసారి సముద్రం ఉగ్రరూపం దాలిస్తే మాయాపట్నం నుంచి కొత్తపట్నం తీరం వరకు కెరటాలు రోడ్డుపైకి దూసుకొచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అతి వేగం.. తీసింది ఇద్దరి ప్రాణం!

- ఆటోను ఢీకొన్న కారు
- అక్కడికక్కడే ఒకరు.. చికిత్స పొందుతూ మరొకరు మృతి
- కోరింగలో ఘటన





మృతిచెందిన యేసు, లక్ష్మి ఫైల్‌ఫొటోలు



కోరింగలో రోడ్డు ప్రమాద దృశ్యం

తాళ్లరేవు, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కోరింగ 216 జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందినట్టు కోరింగ ఎస్‌ఐ పి.సత్యనారాయణ తెలిపారు. వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం కొత్త కోరింగ గ్రామానికి చెందిన నిమ్మితి యేసు(50) రోడ్డు పక్కన నడుచుకుంటూ ఇంటికి వెళ్తున్నాడు. పాతకోరింగ గ్రామానికి చెందిన అబరుకుల లక్ష్మి(55), దడాల లక్ష్మి ఆటోలో కొత్త కోరింగలో ఓ చర్చికి వచ్చి తిరిగి వెళ్లేందుకు రోడ్డుపక్కన పార్కింగ్ చేసిన ఆటోలో కూర్చుని డ్రైవర్ కోసం వేచి చూస్తున్నారు. ఇంతలో యానాం నుంచి అతి వేగంగా వచ్చిన కారు వెనుకనుంచి నిమ్మితి యేసును ఢీకొని ఆ ముందు రోడ్డుపక్కన ఆగిఉన్న ఆటోను ఢీకొనడంతో ఆటో పల్టీ కొట్టింది. కారు పక్కకు దూసుకుపోయింది. దీంతో నిమ్మితి యేసు అక్కడికక్కడే మృతిచెందాడు. అబరుకుల లక్ష్మి, దడాల లక్ష్మికి తీవ్రగాయాలు కాగా అంబులెన్స్‌లో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి పోలీసులు తరలించగా అబరుకుల లక్ష్మి చికిత్స పొందుతూ మరణించింది. దడాల లక్ష్మి చికిత్స పొందుతుంది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కోరింగ ఎస్‌ఐ పి.సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమదానికి గల కారణమైన కారును పోలీసులు కోరింగస్టేషన్‌కు తరలించారు.

గంజాయి విక్రయిస్తున్న ఆరుగురి అరెస్ట్

3 కిలోల సీజ్
రాజోలు సీఐ నరేష్‌కుమార్



రాజోలులో వివరాలు వెల్లడిస్తున్న సీఐ నరేష్‌కుమార్

రాజోలు, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): గంజాయిని విక్రయిస్తున్న ఆరుగురిని అరెస్టు చేసి రూ.12వేలు విలువ చేసే 3 కిలోల గంజాయిని సీజ్ చేశామని రాజోలు సీఐ టీవీ నరేష్‌కుమార్ తెలిపారు. రాజోలు సర్కిల్ పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో ఆదివారం విలేకర్లతో ఆయన మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో గంజాయి రవాణా అరికట్టడానికి జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఉత్తర్వుల ప్రకారం కొత్తపేట డీఎస్పీ ఎస్.మురళీమోహన్ పర్యవేక్షణలో రాజోలు సీఐ నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో పాత గంజాయి నేరస్తులపై నిఘా పెట్టడంతో రీవిజన్ ప్రోగ్రాంలో భాగంగా పాత నిందితులను పోలీసు స్టేషన్‌కు పిలిచి కౌన్సిలింగ్ చేసిన తరుణంలో ఈ నెల 16న గంజాయి రవాణాపై మలికిపురం ఎస్‌ఐ పి.సురేష్‌కి సమాచారం అందింది. మలికిపురం మండలం శంకరగుప్తంలో చవ్వాకుల నితీష్ స్వగృహంలో గంజాయిని కలిగి ఉండి వ్యాపారం చేస్తున్న వారి నుంచి మలికిపురం మండలం డిప్యూటీ తహశీల్దార్, వీఆర్వోల సమక్షంలో ఎస్‌ఐ సురేష్ 3కిలోల గంజాయిని సీజ్ చేసి ఆరుగురిని అరెస్ట్ చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం అర్బన్‌కు చెందిన ఎ.ప్రశాంత్‌కుమార్, మలికిపురం మండలం శంకరగుప్తానికి చెందిన చవ్వాకుల నితీష్, పడమటిపాలెంకు చెందిన తాడి హరీష్‌బాబు, బట్టేలంకకు చెందిన కె.మనోజ్, చింతలమోరికి చెందిన బి.దిశాన్‌కుమార్, కేశనపల్లికి చెందిన జి.శ్యామ్సన్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించామన్నారు. నిందితుల తల్లిదండ్రులు కుటుంబపోషణ నిమిత్తం గల్ఫ్ దేశాల్లో ఉండడం వల్ల వారి పర్యవేక్షణ లేకపోవడం వల్ల గంజాయి వంటి చెడు వ్యసనాలకు బానిసలయ్యారని తెలిపారు. గంజాయి రవాణాపై సమాచారం ఉన్న పోలీసులకు లీగల్ టోల్‌ఫ్రీ 1972లో సమాచారం అందజేయాలని సీఐ కోరారు.

కుమారుడి కోసం వెళ్తూ కన్నుమూత

బస్సు ఢీకొని వ్యక్తి మృతి



రమేష్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ సునీత

కరప, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కరప మండలం వలసపాకల గ్రామంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. ఎస్‌ఐ తోట సునీత తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. కోనసీమ జిల్లా కొత్తపేట మండలం పూజారిపాలెం గ్రామానికి చెందిన పొనుగుపాటి రమేష్(31) రావులపాలెంలోని ఒక మిఠాయిషాపులో పనిచేస్తున్నాడు. అతడికి వివాహమై ఇద్దరు కుమారులున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న చిన్న కుమారుడు వివేక్ వర్ధన్‌ను ఇటీవల కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. కుమారుడికి అవసరమైన దుస్తులు తీసుకురావడానికి రమేష్ ఆదివారం ఉదయం బైక్‌పై కాకినాడ నుంచి పూజారిపాలెం బయలుదేరాడు. వలసపాకల గ్రామ శివారుకు వెళ్లేసరికి రామచంద్రపురం నుంచి కాకినాడ వైపు వస్తున్న కావేరి బస్సు అతివేగంగా అతడిని ఢీకొంది. ఈ ప్రమాదంలో కుడి భుజానికి బలమైన రక్తపు గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ సునీత ఘటనా స్థలికి చేరుకుని విచారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి సోదరుడు నటరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ వివరించారు.

దొరికిన అడవి పంది

నలుగురిని గాయపరచడంతో పట్టుకున్న స్థానికులు



ఐ.పోలవరం, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం ఐ.పోలవరం, కేశనకుర్రుల్లో నలుగురిని గాయపరిచిన అడవి పందిని స్థానికులు బంధించారు. తీవ్రంగా గాయపడిన ఐ.పోలవరానికి చెందిన దంగుడుబియ్యం వెంకటరాజారావు కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. మరో ముగ్గురు టి.కొత్తపల్లి ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. ఐ.పోలవరం నుంచి కేశనకుర్రులోకి ప్రవేశించిన అడవిపంది అక్కడి జనాలపై దాడికి పాల్పడింది. దీనితో స్థానికులు అడవిపందిని బంధించారు. అటవీ శాఖాధికారులకు అందజేశామని తెలిపారు.

చోరీ కేసుల్లో ఇద్దరు నిందితుల అరెస్ట్

రూ.9.80 లక్షల విలువైన సొత్తు స్వాధీనం



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ



పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు

అన్నవరం, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా అన్నవరం పరిసర పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఇటీవల జరుగుతున్న వరుస చోరీలపై జిల్లా ఎస్పీ ఆదేశాలతో పెద్దాపురం డీఎస్పీ, ప్రత్తిపాడు సీఐ పర్యవేక్షణలో భాగంగా ఆదివారం అన్నవరం జాతీయ రహదారిపై ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి రూ.9.80 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ శ్రీ హరిరాజు తెలిపారు. రంపచోడవరానికి చెందిన అడపా సూర్యచంద్ర, కిర్లంపూడికి చెందిన అడపా జోగా అమర్‌గంగాధర్ హైదరాబాద్, వైజాగ్, తుని, ప్రత్తిపాడు, అన్నవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో వరుస చోరీలకు పాల్పడేవారని పేర్కొన్నారు. 16 కేసుల్లో నిందితుల నుంచి 13 మోటార్‌బైక్‌లు, అర కిలో వెండి వస్తువులు, టీవీ, అమ్మవారికి ధరించే రోల్డ్‌గోల్డ్ హారం స్వాధీనం చేసుకోగా ఈ సొత్తు విలువ రూ.9.80 లక్షలు ఉంటుందని డీఎస్పీ తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి ప్రత్తిపాడు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచామన్నారు. సమావేశంలో ప్రత్తిపాడు సీఐ సూరిఅప్పారావు, అన్నవరం ఎస్‌ఐ హరిబాబు తదితరులు ఉన్నారు.

ఆర్చరీ పోటీల్లో పిఠాపురం ఫస్ట్



పోటీల్లో విజేతలకు మెడల్స్ ప్రదానం

పిఠాపురం, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురంలోని ఆర్ఆర్‌బిహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో ఆదివారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్చరీ బాలబాలికల పోటీలు ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగాయి.ఒక పక్కన వర్షం పడుతున్నా క్రీడాకారులు తమ లక్ష్యం వైపు గురిచూసి విజేతలుగా నిలిచారు. రాజమహేంద్రవరం, అమలాపురం, రాజోలు, కాకినాడ, పిఠాపురం, తుని తదితర ప్రాంతాల క్రీడాకారులు పోటీల్లో పాల్గొని ఇండియన్ రౌండ్ కేటగిరీలో పోటీ పడ్డారు.ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లో పిఠాపురం క్రీడాకారులు మొదటి స్థానంలో నిలవగా, కాకినాడ రెండు, అమలాపురం మూడో స్థానంలో నిలిచారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలను పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ ప్రారంభించారు. పోటీలను వీక్షించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం కన్వీనర్ బోడ సతీష్, నాయకుడు అల్లవరపు నగేష్, జనసేన నాయకుడు మార్నీడి రంగబాబు, కాకినాడ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మిడిశెట్టి నాగేంద్రకుమార్ పాల్గొనగా,ఉమ్మడి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జేఎన్ఎస్ గోపాలకృష్ణ, పి.లక్ష్మణరావు పోటీలను పర్యవేక్షించారు.న్యాయ నిర్ణేతలుగా పి.కృష్ణ, కె.చిన్నబ్బాయి, ఎం.గణేష్, జె.ప్రసాదరావు వ్యవహరించారు.విజేతలను కాకినాడ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాసకుమార్,ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పద్మనాభం అభినందించారు.

నేడు వికాసలో జాబ్ మేళా

కాకినాడ సిటీ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 18న కాకినాడ వికాస కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు తెలిపారు. ఈ మేళాలో వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు.ఈ ఉద్యోగాలకు పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లమో, బీటెక్, బీఫీఏ, ఎంబీఏ ఉత్తీర్ణులైన 35 సంవత్సరాలలోపు అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సోమవారం ఉదయం 9గంటలకు సర్టిఫికెట్ల జెరాక్స్‌లతో కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయం వద్దకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 77993 76222లో సంప్రదించాలన్నారు.

రేపు సామర్లకోటలో వేదశాస్త్ర పండిత సన్మాన సభ

సామర్లకోట, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): సామర్లకోట కుమార రామ భీమేశ్వరాలయంలో ఈ నెల 19న సామర్లకోట బాలాత్రిపుర సుందరి వేదశాస్త్ర పరిషత్ ఆధ్వర్యంలో 27వ వేద శాస్త్ర పండిత సన్మానసభ జరుగనున్నట్టు నిర్వాహక కమిటీ కన్వీనర్ గ్రంధి రామకృష్ణ ఆదివారం తెలిపారు. ఉభయగోదావరి జిల్లాల నుంచి పలువురు వేదపండితులు ఈ సభకు హాజరై చతుర్వేద పారాయణం చేస్తారన్నారు. అనంతరం పండితులకు సత్కారం నిర్వహించనున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అమలకంటి శ్రీనివాసరావును సన్మానిస్తామని రామకృష్ణ తెలిపారు.

పాదగయలో 22న సామూహిక వరలక్ష్మి వ్రతాలు

10వేల చీరలు సమకూరుస్తున్న పవన్‌కల్యాణ్.. ఐదు బ్యాచ్‌లుగా నిర్వహణ



ఏర్పాట్లను పరిశీలిస్తున్న హరిప్రసాద్, కేకే తదితరులు


పిఠాపురం, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): పిఠాపురంలోని పాదగయ క్షేత్రంలో కుక్కుటేశ్వరస్వామి, రాజరాజేశ్వరీదేవి, పురుహూతికా అమ్మవార్ల సన్నిధిలో ఈనెల 22న సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించనున్నారు. వ్రతాలు ఆచరించే మహిళా భక్తులకు డిప్యూటీ సీఎం, పిఠాపురం ఎమ్మెల్యే పవన్‌కల్యాణ్ 10వేల చీరలు, పసుపు, కుంకుమ సమకూర్చారు. వ్రతాల నిర్వహణ ఏర్పాట్లను ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, జనసేన ప్రోగ్రామ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కల్యాణం శివశ్రీనివాస్, చక్రవర్తి, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాస్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం హరిప్రసాద్ మాట్లాడుతూ ఐదు బ్యాచ్‌లుగా వ్రతాలు నిర్వహిస్తామని, ఈ బ్యాచ్‌లకు అంబిక, భ్రమరాంబ, చాముండి, దుర్గ, ఈశ్వరీలుగా నామకరణం చేశామన్నారు. ఉదయం 5గంటలు నుంచే వ్రతాలు ప్రారంభమవుతాయని తెలిపారు.అంతకు ముందు పాదగయలో కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయ స్వామి, రాజరాజేశ్వరీదేవి, పురుహూతికా అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాదగయ ఈవో కాట్నం జగన్మోహన శ్రీనివాస్, సీఐ జి.శ్రీనివాస్, జనసేన నాయకులు, వీరమహిళలు పాల్గొన్నారు.

గోపాలపురంలో ఉట్టి వివాదం

ఇరువర్గాల ఘర్షణ.. పోలీస్‌స్టేషన్‌లో పరస్పర ఫిర్యాదు

గోపాలపురం, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): గోపాలపురంలో శనివారం రాత్రి కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. దీనిలో భాగంగా ఉట్టి కొట్టే సమయంలో ఇద్దరి వ్యక్తుల మధ్య ఏర్పడిన భేదాభిప్రాయాలు రెండు వర్గాల మధ్య వివాదానికి దారి తీసింది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఉట్టికొట్టిన నేపథ్యంలో ఇద్దరు వ్యక్తుల మధ్య వాట్సాప్ వాయిస్ మెసేజ్‌ల రూపంలో గొడవ ప్రారంభమైంది.దీంతో ఒక యువకుడిపై ఇంకొందరు దాడిచేశారు. తనపై దాడి చేశారంటూ సదరు యువకుడు ఆదివారం తన స్నేహితుల కు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి అడిగేందుకు యత్నించగా వారిపై కూడా ఆదివారం రాత్రి దాడిచేశారు. దీంతో మరోసారి వివాదం ఏర్పడింది. దీంతో ఒకరిపైఒకరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. విషయం తెలుసుకుని అప్రమత్తమైన పోలీసులు ఇరువర్గాలకు సర్దిచెప్పారు. కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్, సీఐ నాయక్‌లకు సమాచారమిచ్చారు. వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలతో మాట్లాడినట్టు సమాచారం.

ఏలేరు జలాశయంలో 11.77 టీఎంసీల నీటి నిల్వలు



ఏలేశ్వరం, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): ఎగువ నుంచి వస్తున్న సహజ ప్రవాహంతో పాటు గోదావరి జలాలు కూడా వచ్చి చేరడంతో ఏలేరు జలాశయంలో నీటి నిల్వలు స్వల్పంగా పెరుగున్నాయి. ఎగువ నుంచి 1871, పురుషోత్తపట్నం నుంచి 1225 క్యూసెక్కుల చొప్పున నీరు జలాశయంలోకి వచ్చి చేరుతోంది. రిజర్వాయర్ పూర్తిస్థాయి సామర్థ్యం 24.11 టీఎంసీలు కాగా ఆదివారం 11.77 టీఎంసీలకు నీటి నిల్వలు చేరాయి. జలాశయం పూర్తిసాయి నీటి మట్టం 86.56 మీటర్లు కాగా ప్రస్తుతం 78.49 మీటర్లకు చేరింది. ఎడమ కాలువ నుంచి విశాఖపట్నానికి 200 క్యూసెక్కులు, ఏలేశ్వరంలోని తిమ్మరాజు చెరువుకు 400 క్యూసెక్కుల చొప్పున నీరు చేరుతోంది. కాలువలకు సాగు నీరు విడుదలవ్వడంతో రైతులకు పంటలపై భరోసా ఏర్పడింది.

నిర్వాసితులపై నిర్లక్ష్య ధోరణి

- సీపీఎం ఆలిండియా సెక్రటరీ బేబి
- పోలవరం నిర్వాసిత ముంపు మండలాల్లో పర్యటన



ఆదివాసీ సంప్రదాయ నృత్యం చేస్తున్న బేబీ

చింతూరు/వీఆర్ పురం, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి కారణంగా పోలవరం నిర్వాసితులకు అన్యాయం జరిగిందని సీపీఎం పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ అన్నారు. పోలవరం నిర్వాసిత ముం పు మండలాల పర్యటనలో భాగంగా సీపీఎం కేంద్ర కమిటీ ఆదివారం చింతూరు, వీఆర్ పురం మండలం రామవరం, ఎటపాక మండలం రామ్‌గోపాలపురంలో పర్యటించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశాల్లో బేబీ మాట్లాడుతూ నిర్వాసితులకు జరిగిన అన్యాయంపై రాజ్యసభ, లోక్‌సభల్లో నిలదీస్తామన్నారు. పునరావాస కాలనీల్లో మౌలిక వసతుల కల్పన జరగలేదని, కాలనీలు కూడా నాసిరకంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఈ మేరకు నిర్వాసితులను ఏకం చేసి న్యాయమైన పునరావాసం, పరిహారం అందే వరకు పోరాటం చేస్తామన్నారు.వైసీపీ హయాంలో సహా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం నిర్వాసితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు అన్ని మౌలిక వసతులతో కూడిన కాలనీలు నిర్మించాలన్నారు. భూములు త్యాగం చేసిన వారికి ఎకరాకు రూ.20 లక్షలు ఇవ్వాలని, ఇంటికో ఉద్యోగం కల్పించాలన్నారు. అనంతరం రాజ్యసభ సభ్యుడు, సీపీఎం పార్టీ ఫ్లోర్ లీడర్ జాన్ బ్రిట్టాస్, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు లోకనాథం మాట్లాడుతూ రామవరం గ్రామంలో మొత్తం 279 ఇళ్లు ఉండగా రోడ్డుకు ఒకవైపు ఉన్న 166 ఇళ్లకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారని, రోడ్డుకు మరో వైపు ఉన్న ఇళ్లు ముంపు జాబితాలోకి రావా అని ప్రశ్నించారు. తొలుత సీపీఎం బృందానికి చింతూరులో పార్టీ శ్రేణులు, ఆదివాసీలు సంయుక్తంగా కొమ్ము నృత్యాలతో స్వాగతం పలికాయి. గ్రామ సెంటర్‌లో ఉన్న అమరవీరుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, కార్యవర్గ సభ్యులు వాణిశ్రీ, తులసీదాస్, బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏడిదలో పార్కు ప్రారంభం

స్వీయ నిధులు రూ.5 కోట్లతో ఆధునీకరించిన దాత నామాల



ఆధునీకరించిన పార్క్‌లో ఏర్పాటు చేసిన లాన్

మండపేట, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం ఏడిద గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త నామాల పురుషోత్తం జన్మభూమి రుణం తీర్చుకుంటున్నారు. స్వగ్రామం ఏడిదలో పంచాయతీకి చెందిన పెద్ద చెరువు 6.14 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఆ చెరువును పురుషోత్తం దత్తత తీసుకుని సొంత నిధులు రూ.5 కోట్ల వ్యయంతో ఆధునికరించారు. వాకింగ్ ట్రాక్, లాన్, సోలార్ సిస్టం లైటింగ్, ప్రహరీ, చెరువు మధ్యలో 22 అడుగుల స్వామి వివేకానంద విగ్రహం, చిన్నపిల్లల ఆడుకునేందుకు ఉయ్యాలలు, పెద్దలకు ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ పార్క్‌ను ఈ నెల 18న ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ప్రారంభించనున్నారు. నామాల పురుషోత్తం, అనంతలక్ష్మి దంపతులు పేరిట నిర్మించిన పార్కు ఏడిద వాసులకు ఆహ్లాదం అందించనుంది. ఇదిలా ఉండగా స్థానిక జడ్పీ హైస్కూల్లో ప్లస్‌టు బాలికల జూనియర్ కళాశాలకు అవరమైన భవనాలను రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించారు. ఈ పాఠశాలలో టెన్త్, ఇంటర్‌లో ప్రథమస్థానంలో నిలిచిన వారికి రూ.2 లక్షలు, రూ.5 లక్షలు ఏటా అందిస్తున్నారు. అలాగే పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, ఫర్నీచర్ సమకూర్చారు.ఆడిటోరియం నిర్మించారు. మూడంతస్తుల భవనం నిర్మించి అందులో కంటి ఆసుపత్రి, లైబ్రరి, వీఆర్వో కార్యాలయం ఏర్పాటు చేశారు. గ్రామానికి చేస్తున్న సేవలను వెలకట్టలేమని సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం కొనియాడారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ విజేత అనంతపురం



అనంతపురం బాలికల జట్టుకు కప్ బహూకరిస్తున్న మర్రెడ్డి శ్రీనివాస్

పిఠాపురం, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జరుగుతున్న 10వ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు బాలబాలికల విభాగాల్లో ఉమ్మడి అనంతపురం జిల్లా జట్లు విజేతగా నిలిచాయి. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్, తూర్పుగోదావరి, పిఠాపురం బాస్కెట్‌బాల్ ప్లేయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 4రోజుల పాటు జరిగిన ఈ పోటీలు ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగాయి.బాలుర విభాగంలో 13 ఉమ్మడి జిల్లాల నుంచి 13 జట్లు, బాలికల విభాగంలో 12 జట్లు పాల్గొన్నాయి. బాలుర విభాగంలో అనంతపురం జట్టు విజేతగా నిలవగా... పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల జట్లు రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. బాలికల విభాగంలో అనంతపురం జిల్లా జట్టు విజేతగా నిలవగా, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాల జట్టు రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. విజేతలకు ఆదివారం రాత్రి జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పిఠాపురం అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మొగలి కాశీ విశ్వనాథ్,బొజ్జా మాణిక్యాలరావు, కొత్తెం సుందరకుమార్,రాష్ట్ర, ఉమ్మడి జిల్లాల అసోసియేషన్ల ప్రతినిధులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.



లొల్లాలమ్మకు రూ.9.30 లక్షల విలువైన బంగారు హారం

ఆత్రేయపురం, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామదేవత లొల్లాలమ్మకు మాజీ సర్పంచ్ దివంగత కాయల వెంకట్రావు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు రూ.9.30 లక్షలు విలువైన బంగారు హారం సమర్పించారు. ఆదివారం కుమారుడు కాయల జగన్నాథం (సర్పంచ్), కాయల నాగేశ్వరరావు, కాయల సత్యనారాయణలు బంగారు హారాన్ని ఊరేగింపుగా తీసుకుని వెళ్లి అమ్మవారికి బహూకరించగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాజమహేంద్రవరం

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి

ఆర్టీసీ బస్సులు ఫుల్.. ఆటోలు నిల్

ఆటోలు ఎక్కేందుకు ఆసక్తి చూపని మహిళలు.. ఆలస్యమవుతున్నా ఆర్టీసీకే మొగ్గు



సీతానగరంలో ఆదివారం రాత్రి ఆర్టీసీ బస్సు వద్ద రద్దీ

సీతానగరం, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్త్రీశక్తి పథకం(మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం) సక్సెస్ అయిందని చెప్పవచ్చు. సెలవు దినమైన ఆదివారం కూడా ఆర్టీసీ బస్సులు రద్దీగా కనిపించాయి. సీతానగరం బస్టాండ్‌లో రాత్రి సుమారు 7గంటల ప్రాంతంలో ఎప్పుడు ఖాళీగా కనిపించే బస్టాండ్ ప్రయాణికులతో కళకళలాడింది. మహిళలు గతంలో బస్సు లేటయితే ఆటోలో వెళ్లిపోయేవారు దీంతో రద్దీ కనిపించేది కాదు కాని ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తరువాత మహిళలు 90శాతం ఆటోలో ఎక్కడానికి ముందుకు రావడం లేదు. ఆర్టీసీ బస్సుకోసం వేచిచూస్తున్నారు. దీంతో బస్టాండ్‌లు ప్రయాణికులతో కళకళలాడుతున్నాయి. ఆటో డ్రైవర్లు రాజమండ్రి.. రాజమండ్రి.. అని గొంతు చించుకుని అరుస్తున్నా ఎవరు స్పందించడం లేదు.



ఖాళీగా కనబడుతున్న ఆటో

మునికూడలి సొసైటీ అధ్యక్షుడిగా రామారావు



సొసైటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన రామారావు

సీతానగరం, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): మునికూడలి సొసైటీ చైర్మన్‌గా సానిపిని వెంకట రామారావు, డైరెక్టర్లుగా మల్లి వెంకట సత్యనారాయణ, పెరుగు సత్యనారాయణ ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈ కార్యక్రమంలో టీడీపీ గద్దే వెంకటకృష్ణ చౌదరి(నల్లి), మండలాధ్యక్షుడు గెడ్డం తిమ్మారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

సందడిగా ఉట్టుకొట్టు కార్యక్రమాలు- ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు



రంగంపేటలో ఉట్టుకొట్టే కార్యక్రమంలో చిన్నారులు

రంగంపేట, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని వడిశలేరులో కృష్ణుడి గుడి వద్ద, రంగంపేలో పాతూరి రామాలయం వద్ద శనివారం రాత్రి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. శ్రీకృష్ణుని గుడి వద్ద ప్రత్యేక పూజలు, కీర్తనలు, భజనలు చేశారు. ఈ సందర్భంగా రాత్రి నిర్వహించిన ఉట్టుకొట్టు కార్యక్రమంలో యువకులు పోటీ పడ్డారు. చిన్నారులు శ్రీకృష్ణుని, గోపికల వేషధారణలో అలరించారు. కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కోటపాడులో శ్రీకృష్ణ మందిరం శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీసత్యసాయి బాలవికాస్ విద్యార్థులతో కోలాటం, భరతనాట్యం, ఉట్టుకొట్టే కార్యక్రమం నిర్వహించారు. మందిర అర్చకులు భక్తులకు మహా మంగళహారతి అందించారు.

శ్రీకృష్ణ చైతన్య ఆశ్రమంలో నందోత్సవం

రాజమహేంద్రవరం కల్చరల్,ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్యాపురం శ్రీకృష్ణ చైతన్య ఆశ్రమంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా శ్రీ త్రిదండి స్వామి భక్తి కంకణ బన మహరాజ్ పర్యవేక్షణలో ఆదివారం శ్రీనందోత్సవం జరిగింది. భక్తులు శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గోకుల్ టీవీఎస్ అధినేత ఎన్‌వీవీ సత్యనారాయణ,పీవీఎస్ కృష్ణారావు, నిమ్మలపూడి గోవిందు, అకిరా హాస్పిటల్ అధినేత డాక్టర్ ప్రభాకర్, ఎస్బీ మోటార్స్ ఎం.రంగప్రసాద్, సీపీ రెడ్డి, మన్యం ఫణికుమార్ పాల్గొన్నారని ఆశ్రమ ఇన్‌చార్జి హరిదాస్ తెలిపారు.

కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి..



కృష్ణ భగవానుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పాల్గొన్నారు. ఆదివారం నగరంలో మెయిన్ రోడ్డు, గోపాలనగర్ పుంతరోడ్డు, సీతంపేట, దేవీచౌక్ తదితర ప్రాంతాల్లో ఉన్న కృష్ణుని ఆలయాల్లో జరిగిన పూజా కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన ఉట్టికొట్టే కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భగవద్గీత మన జీవితాన్ని మార్గనిర్దేశం చేస్తుందన్నారు. కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, స్థానిక పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం

అనపర్తి, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): పాత్రికేయుల సమస్యల పరిష్కారంలో ఏపీయూడబ్ల్యూజే ముఖ్య భూమిక పోషిస్తుందని, యూనియన్ పటిష్ఠతకు ప్రతి పాత్రికేయుడు కృషి చేయాలని అనపర్తి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కర్రి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం అనపర్తి ప్రెస్‌క్లబ్ ఆవరణలో శ్రీనివాసరెడ్డి యూనియన్ జెండాను ఎగురవేశారు. ముందుగా వ్యవస్థాపకుడు మానికొండ చలపతిరావు చిత్రపటానికి పాత్రికేయులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనపర్తిలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాత్రికేయులు సత్తి శ్రీనివాసరెడ్డి, చింతా వీర్రాఘవరెడ్డి, గురవయ్య, వనుములు, తేతలి మణికంఠరెడ్డి పాల్గొన్నారు.

స్టేట్ టాస్క్‌ఫోర్స్ అదుపులో హుకుంపేట వాసి

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): విజయవాడ నుంచి వచ్చిన స్టేట్ టాస్క్‌ఫోర్స్ బృందం రాజమహేంద్రవరం రూరల్ మండలం హుకుంపేటకు చెందిన కాజులూరి ఉదయ్‌ను అదుపులోకి తీసుకుందని రాష్ట్ర ఎక్సైజ్ అధికారి రాహుల్‌దేవ్ శర్మ ఒక ప్రకటన విడుదల చేశారు. అక్రమ మద్యం భారీగా కలిగి ఉండడంతో ఉదయ్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఇతర రాష్ట్రాలకు చెందిన 1344 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఉదయ్ స్థానికంగా మద్యం బాటిల్‌ను క్వాటర్ రూ.90 లకు విక్రయిస్తున్నాడని ఇతర రాష్ట్రాల నుంచి తీసుకువచ్చిన మద్యానికి ఎటువంటి సుంకాన్ని చెల్లించకుండా రాజమహేంద్రవరం రూరల్‌లో అక్రమంగా మద్యాన్ని నిల్వచేసి అమ్మకాలు చేస్తుండడంతో స్టేట్ టాస్క్‌ఫోర్స్ పట్టుకుంది. అసలు నిందితుడు బొమ్మూరు నవభారత్ నగర్‌కు చెందిన వాసిరెడ్డి వెంకటేశ్వరావును అరెస్టు చేయాల్సి ఉందని రాహుల్‌దేవ్ శర్మ తెలిపారు. స్టేట్ టాస్క్‌ఫోర్స్ బృందం ప్రత్యేకంగా సీఐ అర్.త్రినాథ్ పర్యవేక్షణలో సిబ్బంది మౌళి, మధుసూదన్, తలయ్యలతో కలిసి ఈ ఆపరేషన్ చేసినట్టు తెలిపారు.

నెల్లూరులో రాజమండ్రి గంజాయి స్మగ్లర్ అరెస్ట్

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరానికి చెందిన గంజాయి స్మగ్లర్‌ను నెల్లూరు పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నెల్లూరు నుంచి పోలీస్ అధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం.. నెల్లూరు బాలాజీనగర్ పీఎస్ పరిధిలో ఒక కారులో గంజాయిని తరలిస్తున్నట్టుగా పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు అక్కడ పోలీసులు గంజాయి స్మగ్లరును పట్టుకునే ప్రయత్నం చేశారు. అయితే అతను సినీ ఫక్కీలో కారుతో పోలీసులను ఢీకొట్టి పారిపోతుండగా బాలాజీనగర్ సీఐ సాంబశివరావు రెండు రౌండ్లు కాల్పులు జరిపి నిందితుడ్ని అదుపులోకి తీసుకుని 22 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు రాజమండ్రికి చెందిన బీకర ప్రకాష్ అలియాస్ సూర్యప్రకాష్‌గా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనలో కానిస్టేబుల్ ఫీరోజ్‌కు గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. నిందితుడు ప్రకాష్ ఎవరనేదానిపై స్థానిక పోలీసులు విచారణ చేపట్టినట్టు తెలిసింది.

ఆర్థిక సాయం అందజేత

పెరవలి, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): కానూరు అగ్రహారంలో వివిధ సంఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులను బీజేపీ నేతలు ఆదివారం పరామర్శించారు. ఇటీవల గుండెపోటుతో అంగడి సూర్యనారాయణ, రోడ్డు ప్రమాదంలో లంకే దుర్గాప్రసాద్, దవులూరి సుబ్రహ్మణ్యం, విద్యుత్‌షాక్‌కు గురై పల్లా దానయ్య మరణించారు.వీరిని పరామర్శించగా రంగా వెంకటేశ్వరరావు ఆర్థిక సాయం అందించారు. అలాగే అనారోగ్యానికి గురైన నాగ మునీశ్వరరావుకూ సాయం అందించారు. బీజేపీ నేతలు సింహాద్రి సత్యనారాయణ, రంగనీడి గంగాధర్, లీలాకృష్ణ, కలిదిండి శివప్రసాద్‌రాజు, తోరం జయ శ్రీనివాస్, కట్టుంగ అచ్చియ్య పాల్గొన్నారు.

కదిలిన డొంక

- కొలిక్కి వస్తున్న భాస్కర్‌నగర్ లేఅవుట్ అక్రమాలు
- సుమారు క్రాస్‌బిట్లు 24 పాట్ల వరకూ అధికారులు స్వాధీనం చేసుకునే అవకాశం
- మరో 17 తప్పుడు రిజిస్ట్రేషన్లుగా విజిలెన్స్ ధ్రువీకరణ
- ఆయా సొసైటీలలో ప్రభుత్వ స్థలాలుగా బోర్డు పెట్టే యోచన



రాజమహేంద్రవరంలోని సీటీఆర్‌ఐ సమీపంలో ఉన్న భాస్కర్‌నగర్ లేఅవుట్



(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

రాజమహేంద్రవరంలోని సీటీఆర్‌ఐ సమీపంలోని భాస్కర్‌నగర్ లేఅవుట్‌లో భూమాఫియాకి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఝలక్ ఇచ్చారు. అక్కడి అక్రమాల గుట్టు విప్పారు.త్వరలో ఇక్కడ 24 క్రాస్ బిట్లు, 17 సైట్లలో ఇది ప్రభుత్వ స్థలమనే బోర్డులు పెట్టనున్నారు. ఇవి ప్రభుత్వ స్వాధీనంలోకి రానున్నాయి. కాని ఒకరిద్దరు ఇంకా కోర్టు లిటిగేషన్లతో కాలయాపన చేసే ప్రయత్నాలు చేయడం గమనార్హం. అయినా జిల్లా కలెక్టర్ ఈ అక్రమాలను అరికట్టడానికి కృత నిశ్చయంతో ఉన్నారు. రాజమహేంద్రవరం నడిబొడ్డున సీటీఆర్‌ఐ ప్రాంతంలోని భాస్కరనగర్‌లోని 1975 నాటి రాజమండ్రి పబ్లిక్ సర్వెంట్ కోపరేటివ్ బిల్డింగ్ సొసైటీ స్థలాలు మాఫియా గుప్పిట్లోకి పోయాయి. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. రాజమండ్రిలోని పబ్లిక్ సర్వెంట్స్ కోసం 1968లో ప్రభుత్వం మార్కెట్ విలువ(సబ్ రిజిస్ట్రార్ వాల్యూ) ప్రకారం 32.09 ఎకరాలు కొనుగోలు చేసింది. ఈ సర్వే నెంబర్లు 111, 114,117, 118,119, 120, 121/1, 122/1, 135గా ఉన్నాయి. ఈ స్థలాలు పొందడం కోసం రాజమండ్రి పబ్లిక్ సర్వెంట్ కోపరేటివ్ సొసైటీ ఏర్పడింది. 1975లో ఈ భూమిని 274 ప్లాట్లుగా కేటాయించింది. మరో క్రాస్ బిట్లు 24 కూడా ఉన్నాయి. ఈ స్థలాలు పొందడానికి లబ్ధిదారుడు ప్రభుత్వ ఉద్యోగిగా ఉండాలి. కనీసం 21 ఏళ్ల వయస్సు ఉండాలి. చాలా మంది రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. కొందరు చేయించుకోలేదు. కొందరికి 2నుంచి 3 ప్లాట్లు కూడా కేటాయించారు. కానీ అధికారికంగా రిజిస్ట్రేషన్ ఒక ప్లాట్‌కే జరిగింది. దీనితో భూమాఫియా కన్నుపడింది. ఆక్రమించుకోవడం, వేరే వారికి అమ్మేయడం ఇలా చాలా ప్లాట్లు ఇప్పటికి మూడు నాలుగు చేతులు మారాయి. ఇది పెద్ద వివాదం కావడంతో గతంలో విజిలెన్స్ విచారణ కూడా జరిపి నివేదిక ఇచ్చింది. అంతకుముందు ఈ సొసైటీ సభ్యులు ఎవరూ లేకపోవడంతో సహకార శాఖకు చెందిన అసిస్టెంట్ రిజిస్ట్రార్ స్థాయి అధికారిని ప్రభుత్వం ఇక్కడ లిక్విడేటర్‌గా నియమించి, వీటిని రక్షించే బాధ్యతను అప్పగించింది. కానీ పరిస్థితిలో ఏ మార్పు లేదు. అన్యాక్రాంతం జరుగుతూనే ఉంది. గతంలో ఓ లిక్విడేటర్ ఓ ఆసామి పేర కేటాయించడం తాజాగా వివాదాస్పదమైంది. తర్వాత వచ్చిన లిక్విడేటర్ వీటిని వెరిఫికేషన్ చేసి రిపోర్టు ఇవ్వాలి. మొత్తం 274 ప్లాట్లలో 171 జన్యూన్‌గా ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. 17 ప్లాట్లు అన్యాక్రాంతమైనట్టు అధికారులు అప్పట్లో గుర్తించారు. తప్పుడు రిజిస్ట్రేషన్లు జరిగినట్టు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ధ్రువీకరించింది. మరో 78 ప్లాట్లను వెరిఫికేషన్ చేయవలసి ఉంది. ఏ శక్తులు పనిచేస్తున్నాయో కానీ, వెరిఫికేషన్ కూడా జాప్యమవుతోంది. ఈ నేపథ్యంలో ఆంధ్రజ్యోతి ఈ అక్రమాలను వెలుగులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రశాంతి అధికారిక కమిటీలు నియమించి పలు దఫాలు సర్వే చేయించారు. ఐదు డివిజన్లుగా విభజించి మొత్తం ప్లాట్లు వెరిఫికేషన్ చేయించారు. గతంలో ఎవరో మాయంచేసిన రికార్డులను కూడా సబ్- రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ఒక్కొక్కటి బయటకు తీశారు. ఆరు ప్లాట్లు ఒకరికే రిజిస్ట్రేషన్ చేసిన ఉదంతంపై కోర్టులో కూడా విచారణ జరిగింది. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇక్కడి భూలావాదేవీలకు సంబంధించిన రికార్డులను సమగ్రంగా పరిశీలన చేశారు. త్వరలో జిల్లా కలెక్టర్ ప్రశాంతితో సహకార శాఖ, ఇతర ఎంక్వయిరీ అధికారులు సమావేశం కానున్నారు. ఎవరివీ కానివిగా తేలిన వాటిని స్వాధీనం చేసుకునే నిర్ణయం ఈ సమావేశంలో తీసుకునే అవకాశం ఉంది.

రహదారులు జలమయం

- చెరువులను తలపిస్తున్న రోడ్లు
- కానరాని డ్రైనేజీ పూడికతీతలు
- పట్టించుకోని అధికారులు



రాజానగరంలోని స్టేట్ బ్యాంకు రోడ్డులో నిలిచిపోయిన వర్షం నీరు

రాజానగరం, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లోని పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. మండల కేంద్రమైన రాజానగరంలోని ప్రధాన వ్యాపార కూడలిగా ఉన్న కోరుకొండ రోడ్డులో డ్రైనేజీలు అస్తవ్యస్తంగా మారిపోడంతో డ్రైనేజీల నుంచి మురుగు నీరు పొంగిపొర్లుతూ ప్రధాన రహదారులను ముంచెత్తుతోంది. చిన్నపాటి వర్షం పడితే చాలు గ్రామంలోని స్టేట్‌బ్యాంక్ రోడ్డుపై వర్షం నీటితో పాటు మురుగునీరు ప్రవహించడం పరిపాటిగా మారింది. దీనికి తోడు డ్రైనేజీల్లో పూడికను తొలగించకపోవడంతో మురుగునీరు ప్రధాన రహదారిపై ప్రవహించడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. డ్రైనేజీల నుంచి వెలువడుతున్న మురుగునీరు వర్షం నీటితో కలిసి దుర్వాసన వస్తుండడంతో స్థానికులు, ప్రయాణికులు పడరాని పాట్లు పడుతున్నారు. ఈ రహదారిలో స్టేట్‌బ్యాంకుతో పాటు, వివిధ శాఖల బ్యాంకులు, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, విద్యా సంస్థలతో పాటు పలు వ్యాపార దుకాణాలు ఉండడంతో వివిధ రకాల పనులపై వచ్చేవారు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈప్రాంతంలో కల్వర్టు నిర్మించినప్పటికీ రహదారి పల్లంగా ఉండడంతో వర్షం నీరు బయటకు వెళ్లే మార్గం లేక నీరు రోడ్డు మీదనే నిలిచిపోతోంది. అలాగే స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో పాత హైవే అధిక వర్షాల సమయంలో ఎగువ ప్రాంతాల నుంచి నుంచి వస్తున్న వర్షం నీరు రహదారి మీదుగా దిగువ ప్రాంతానికి ప్రవహిస్తోంది. ఇక్కడ పూర్వం నుంచి ఉన్న కల్వర్టులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో నీరు దిగువకు పోయే మార్గం లేక రహదారి పైనుంచి ప్రవహిస్తోంది. మండలంలో చక్రద్వారబంధం-జడ్.మేడపాడు రహదారిలో కన్నయ్య చెరువు సమీపంలో పంట బోదెలను రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి పూడ్చిపెట్టడంతో వర్షం నీరు రహదారి మీదుగా ప్రవహిస్తోంది. దీంతో లక్షలాది రూపాయల ప్రభుత్వ నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తున్న రహదారులు ఛిద్రమై ప్రయాణికులు, వాహనదారులు పాలిట శాపాలుగా మారుతున్నాయి. అధికారులు దృష్టి సారించి ఆక్రమణలకు గురైన పంట బోదెలు, నీటి మార్గాలను పునరుద్ధరించే దిశగా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

సుందరేశ్వరస్వామికి లక్ష బిల్వార్చన



లక్ష బిల్వార్చన చేస్తున్న పండితులు

కొవ్వూరు, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో వేంచేసియున్న శ్రీబాలా త్రిపుర సుందరి సమేత సుందరేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం అర్చకుడు మానేపల్లి శ్రీనివాసశాస్త్రి పర్యవేక్షణలో సుందరగణేష్ ఆధ్వర్యంలో లక్షపత్రి పూజను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విఘ్నేశ్వర పూజ, మహన్యాసం, పంచామృతాభిషేకం, బాలా త్రిపుర సుందరి అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. దేవతామూర్తులను విశేష అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థి తపస్విరెడ్డికి ప్రశంసాపత్రం

నిడదవోలు, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): నిడదవోలు పట్టణానికి చెందిన 8వ తరగతి విద్యార్థి తపస్వి రెడ్డి ఉత్తరప్రదేశ్‌కు చెందిన వుడాన్ యూత్ క్లబ్ అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 12వ తేదీన ఆన్‌లైన్‌లో నిర్వహించిన గ్లోబల్ పోస్టు కార్డు రైటింగ్ కాంపిటేషన్ - 2025కు ఎంపికయ్యాడు. ఆయన పంపించిన సందేశం ఎంపిక కావడంతో ఆన్‌లైన్‌లో ప్రసంశాపత్రం అందజేశారు. దీంతో ఎంఈవో పి.గురుమూర్తి, తదితరులు విద్యార్థిని అభినందించారు.

నేడు నేత్ర వైద్యశిబిరం

ఉండ్రాజవరం, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): ఉండ్రాజవరంలోని బౌద్ధదమ్మ పీఠంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు పీఠాధిపతి అనాలయో ఆదివారం తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్షలు చేసి, ఉచితంగా మందులను అందిస్తామని చెప్పారు. అలాగే అర్హులైన వారికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేస్తామన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్నవారికి కంటి శస్త్రచికిత్సలు చేయిస్తామన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి

రైతులతో కలిసి ట్రాక్టర్ ర్యాలీ



ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం రూరల్/కడియం, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. రైతుల ఖాతాలో ఇటీవల అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధులు జమయిన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆదివారం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో వందలాది మంది రైతులతో ట్రాక్టర్ ర్యాలీని ఎమ్మెల్యే గోరంట్ల నిర్వహించారు. కడియంలో ప్రారంభమైన ఈ ర్యాలీ వేమగిరి, ధవళేశ్వరం, ఐఎల్‌టీడీ జంక్షన్, కోటిపల్లి బస్టాండ్, స్టేడియం రోడ్డు, మోరంపూడి హుక్కుంపేట, బొమ్మూరు వరకు భారీ ర్యాలీగా సాగింది. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అన్నదాత సుఖీభవ మొదటి విడత నిధులు విడుదల చేశామని, రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు కలిపి సంవత్సరానికి రైతుల ఖాతాల్లోకి రూ.20 వేలు జమతాయని చెప్పారు. సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్, 50శాతం సబ్సిడీతో రైతులకు ఉపయోగపడేలా విధంగా అనేక రకాల పనిముట్లను అందిస్తున్నట్టు చెప్పారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే విధంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని, అందుకే ఇంత వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రైతులు తమ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే గోరంట్ల చెప్పారు.

అనుకోని అతిథిగా మంత్రి లోకేశ్

ట్రాక్టర్ ర్యాలీ ముగింపులో అనుకోని అతిథిగా మంత్రి నారా లోకేశ్ వచ్చారు. ర్యాలీ ముగుస్తున్న సమయంలో అటుగా వెళ్తున్న లోకేశ్ కాన్వాయ్ ఆగి గోరంట్లను కలిసి ముచ్చటించారు. ఇంతటి వర్షంలో స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ ర్యాలీ చేసిన గోరంట్ల స్ఫూర్తిని ప్రశంసించారు. కార్యక్రమంలో టీడీపీ హెల్త్‌వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవిరామ్ కిరణ్, ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్, వైస్ చైర్మన్ బోడపాటి గోపి, వెలుగుబంటి రఘురాం, మత్సేటి ప్రసాద్, అన్నందేవుల చంటి, మార్గాని సత్యనారాయణ, వాసిరెడ్డి రాంబాబు, మజ్జి పద్మావతి, కురుకూరి కిషోర్, నున్న కృష్ణ, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, ఆదిమూలం సాయి, నిమ్మలపూడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏడేళ్లకు మోక్షం

- ఇళ్లపల్లి నుంచి ఇళ్లపల్లి పాకలకు సీసీ రోడ్డు నిర్మాణం
- గ్రామస్థుల హర్షం



ఇళ్లపల్లి-ఇళ్లపల్లి పాకల సీసీ రోడ్డు

బిక్కవోలు, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): ఇళ్లపల్లి శివారు ఇళ్లపల్లి పాకల రోడ్డుకు ఏడేళ్ల తరువాత మోక్షం కలిగింది. ఇళ్లపల్లి శివారు పాకలు గ్రామంలో 200 కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరు ఏ సరుకులు కొనుక్కోవాలన్నా, ఆసుపత్రులకు రావాలన్నా, ఎక్కడికి ప్రయాణం చేయాలన్నా 7కి.మీ దూరంలోని మండల కేంద్రమైన బిక్కవోలు రావల్సిందే. బస్సు సౌకర్యం లేదు, ప్రత్యేకించి ఆటోలు కట్టించుకుని బిక్కవోలు వచ్చేవారు. ఇళ్లపల్లి నుంచి పాకలకు 2 కి.మీ పొలాల మధ్య నుంచి మట్టిరోడ్డు వుండేది. వర్షమొస్తే ఇక ఈరోడ్డుపై ప్రయాణం చేయడం సాహసమే. ఆటోలు కూడా వెళ్లేవి కావు. దీంతో సైకిళ్లపైన కాలినడకన బిక్కవోలు వచ్చి పనులు చూసుకునే వారు. గత ప్రభుత్వాలు ఈ ఊరికి సిమ్మెంటు రోడ్డు వేయాలన్న ఆలోచన ఎప్పుడూ రాలేదు. దీంతో 2018లో టీడీపీ హయాంలో బిక్కవోలు పెట్రోలు బంకు నుంచి తుమ్మలపల్లి మీదుగా పాకలకు రోడ్డు పనులు ప్రారంభించారు. రోడ్డు సగం పూర్తయ్యే సరికి 2019లో ఎన్నికలు వచ్చి ప్రభుత్వం మారడంతో ఈ రోడ్డు పనులు నిలిచిపోయాయి. మరలా కూటమి ప్రభుత్వం రావడంతో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చొరవతో ఉపాధి హామీ నిధులు రూ.54 లక్షలతో మిగిలిన 900 మీటర్ల మేర ఈ రోడ్డు పనులు పూర్తి చేశారు. దీంతో ఇళ్లపల్లి పాకల వాసులు కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి లోకేశ్, స్పీకర్ అయ్యన్నలకు వీడ్కోలు

కోరుకొండ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు ఇంట జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేశ్ తిరుగు ప్రయాణంలో ఆదివారం మధ్యాహ్నం మధుర పూడి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్పీ డి.నరసింహ కిషోర్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును విమానాశ్రయం లాంజ్‌లో కలెక్టర్ ప్రశాంతి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం ఇచ్చారు. అలాగే పలువురు ప్రజా ప్రతినిధులు,కూటమి నాయకులు, వారిని కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్డీవో ఆర్.కృష్ణనాయక్, డీఎస్పీ కె.రమేష్‌బాబు తదితరులున్నారు. తదుపరి మంత్రి లోకేశ్, స్పీకర్ అయ్యన్న విమానంలో హైదరాబాద్ వెళ్లారు.

మెగా రక్తదానం

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా రాజమహేంద్రవరంలో రాష్ట్ర చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి ఏడిద బాబీ ఆధ్వర్యంలో ఈనెల 10 నుం 22 వరకు నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరాల్లో భాగంగా ఆదివారం స్థానిక జేఎన్ రోడ్డు రోటరీ ఫంక్షన్ హాలులో 101 మంది రక్తదానం చేశారు. ఈ నెల 22 వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బాబి చెప్పారు. శిబిరం నిర్వహించిన వుండమట్ల రామ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భారీగా అభిమానులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న యువకులతో ఏడిద బాబి

కేంద్ర మంత్రిని కలిసిన ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. భీమవరంలో పుష్పాగుచ్ఛాలు అందించి సత్కరించారు. కొవ్వూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, తదితరులు పాల్గొన్నారు.



ఆరుగురు జూదరులపై కేసు

కొవ్వూరు, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): జూదమాడుతున్న ఆరుగురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ కె.శ్రీహరిరావు తెలిపారు. పెనకనమెట్ట గ్రామ శివారులో ఆదివారం డబ్బులు పెట్టి కోత బంతి ఆడుతున్నారని సమాచారం రావడంతో ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి దాడి చేశారు.ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.





వెళ్లిరా.. కన్నయ్యా!

కృష్ణాష్టమిని శనివారం ఊరూవాడా ఘనంగా చేశారు.. దీనిలో భాగంగా పలువురు జైన్‌లు రాధాకృష్ణుల విగ్రహాలను ప్రతిష్టించారు. ఆదివారం పలు విగ్రహాలు ఊరేగింపుగా తీసుకొచ్చి పుష్కరఘాటలో నిమజ్జనం చేశారు.

- ఫొటోగ్రాఫర్- రాజమండ్రి



రైతు ర్యాలీ

చినుకులు పడుతున్నా రైతులు చలించలేదు.. జై చంద్రబాబు నినాదాలతో హోరెత్తించారు.. రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆధ్వర్యంలో కడియం నుంచి రాజమహేంద్రవరం కోటిపల్లి బస్టాండ్ వరకూ ఆదివారం వందలాది ట్రాక్టర్లపై అన్నదాత సుఖీభవ ర్యాలీ నిర్వహించారు. అటుగా వెళుతున్న మంత్రి లోకేశ్ ర్యాలీని చూసి ఆగి ఎమ్మెల్యే గోరంట్ల కాసేపు ఇలా ముచ్చటించారు.. శెహబాస్ అంటూ కితాబిచ్చారు.. 8





వీడ్కోలు సార్

పాలకొల్లు పర్యటన ముగించుకుని స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి నారా లోకేశ్ ఆదివారం మధ్యాహ్నం మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్నారు.. ఈ మేరకు కలెక్టర్ ప్రశాంతి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సతీమణి వెంకటలక్ష్మి, రుడా చైర్మన్ బీవీఆర్ చౌదరి, ఆదిరెడ్డి అప్పారావు పుష్పగుచ్ఛాలు ఇచ్చి వీడ్కోలు పలికారు. - కోరుకొండ

చినుకు.. వణుకు!

నేడు అతి భారీ వానలు



ఆదివారం వర్షానికి రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద నిలిచిన వాన నీరు..

- వాతావరణ శాఖ హెచ్చరిక
- ఆదివారం తెరిపివ్వని వాన
- 128.4 మి.మీ వర్షపాతం
- వాయుగుండంగా అల్పపీడనం
- నేడూ,రేపు భారీ వర్షాలు

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : వరుణుడు వదలడం లేదు.. గత మూడు రోజులుగా జిల్లాలో ఏదో ఒక ప్రాంతంలో వర్షాలు పడుతూనే ఉన్నాయి. వాతావరణంలో కూడా బాగా మార్పువచ్చింది. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉంటుంది. నిన్నటి మొన్నటి వరకూ భానుడు భగభగలాడిపోయాడు. వరుణుడు రాకతో వాతావరణం చల్లబడడంతో నగర జనాభా ఊపిరిపీల్చుకుంటుండగా.. పల్లె జనం మాత్రం ఆందోళనగా ఉన్నారు. జిల్లాలో ఆదివారం ఉదయం నుంచి వర్షం కురుస్తూనే ఉంది. దక్షిణ ఛత్తీస్‌గడ్ పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న అల్పపీడన ప్రభావంతో తెల్లవారుజాము నుంచి ఏకధాటిగా వర్షం జిల్లావాసులను వణికించింది. ఆదివారం సాయంత్రం వరకు వాన పడుతూనే ఉంది. ఉదయం నుంచి కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. దక్షిణ ఛత్తీస్‌గడ్, పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో కోస్తా జిల్లాలో కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సోమవారం మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. ఈనెల 23న బంగాళాఖాతంలో ఇంకో అల్పపీడనం ఏర్పడుతుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆగస్టు నెలలో భారీ వర్షాలు పడే సూచనలు కనిపిస్తున్నాయి. రాగల 48 గంటల్లో భారీ వర్షాలు, అతి భారీ వర్షాలు ఏ జిల్లాలో కురుస్తాయో ప్రకటించి గ్రీన్, ఆరెంజ్, రెడ్ జోన్లుగా విభజించారు. ఈ నెల 15వ తేదీ నుంచి వర్షాలు పెరిగిన నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లా ఆరెంజ్‌జోన్‌గా ఉంది. సోమవారం భారీ నుంచి అతిభారీ వర్షాలు పడతాయని సమాచారం. జిల్లాలో 115.6 మి.మీ నుంచి 204.4 మి.మీ వర్షపాతం నమోదయ్యే అవకాశాలుంటాయి. జిల్లాల విభజన నేపథ్యంలో పశ్చిమ గోదావరి జిల్లా లోని మూడు నియోజకవర్గాలు తూర్పు గోదావరి జిల్లాలో కలిశాయి.. పశ్చిమ కూడా రెడ్ జోన్ పరిధిలో ఉండడంతో అక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది.అన్ని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. అయితే కలెక్టరేట్ నుంచి వాతావరణ సమాచారం సక్రమంగా అందడలేదు.సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనిపై కలెక్టర్ ప్రశాంతి ప్రత్యేకంగా దృష్టి సారించాల్సి ఉంది.



రాజమహేంద్రవరంలో చిత్తడి..చిత్తడిగా రోడ్డు

ఆదివారం వర్షపాతం ఇలా..

తూర్పుగోదావరి జిల్లాలో ఎడతెరపిలేని వానలు పడుతున్నాయి.జిల్లావ్యాప్తంగా 12 మండలాల్లో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు వర్షం కురిసింది.అత్యధికంగా రాజానగరం మండలంలో 48.4 మి.మీలు, అత్యల్పంగా కడియం మండలంలో 0.2 మి.మీ వర్షం కురిసింది.మిగిలిన మండలాల్లో ఒక మోస్తరు నుంచి జల్లులుగా వర్షం పడింది. కోరుకొండ మండలంలో 46.4 మి.మీ, తాళ్ళపూడి 12.4 మి.మీ, సీతానగరం 5.2 మి.మీ,గోకవరం 4.6 మి.మీ, కొవ్వూరు 3.2 మి.మీ, రాజమహేంద్రవరం రూరల్ 2.4 మి.మీ, గోపాలపురం 2.2 మి.మీ,రాజమహేంద్రవరంలో 1.8 మి.మీ, రంగంపేట 1.0 మి.మీ, బిక్కవోలు 0.4 మి.మీల వర్ష పాతం నమోదైంది.ఈ నెల 19వ తేదీ వరకు మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు సంస్థ తెలిపింది.



చినుకమ్మా.. ఆగమ్మా

అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

రాజమహేంద్రవరం రూరల్, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): వచ్చే 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరం లో కేంద్రీకృతమైన అల్పపీడనం, పశ్చిమ వాయువ్య దిశలో వాయుగుండంగా మారే అవకాశం ఉందన్నారు. జిల్లాలో వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా కంట్రోల్ రూమ్‌లు అందుబాటులో ఉంటాయని.. ఎటువంటి సమస్య వచ్చినా సంప్రదించాలన్నారు.



కిటకిటలాడుతున్న రాజమండ్రి బస్టాండ్

బస్..ఫుల్!

- కిటకిటలాడిన బస్టాండ్లు
- మహిళా ప్రయాణికుల క్యూ
- అన్ని దారులదీ ఇదే పరిస్థితి
- 50 వేల మంది ప్రయాణం
- పెరుగుతున్న ఆక్యుపెన్సీ
- వాడపల్లి స్పెషల్ బస్‌లకు ఫ్రీ
- ప్రభుత్వం నుంచి ఆదేశాలు



రాజమహేంద్రవరం, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : బస్టాండ్‌లు కిటకిటలాడుతున్నాయి.. మహిళలతో నిండిపోతున్నాయి. బస్సులనీ మహిళలకే రిజర్వు చేసినట్టు అయిపోతున్నాయి.. ఎక్కడా సీట్లు ఖాళీ ఉండడంలేదు. స్త్రీ శక్తి పథకం కింద ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ అవకాశం ఇచ్చింది. దీంతో మహిళల్లో ఉత్సాహం పెరిగింది. మూడో రోజుకే మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. ఆదివారం జిల్లాలో ఆర్టీసీకి మహిళలు పోటెత్తారు. బస్సులన్నీ కిటకిటలాడాయి.సాధారణంగా జిల్లాలో రోజుకు 32 వేల మంది మహిళలు ప్రయాణిస్తారనేది అంచనా. కానీ ఆదివారం సుమారు 50వేల మంది వరకూ మహిళలు ఉచిత ప్రయాణం చేసినట్టు అధికారులు చెబుతున్నారు. ఆగస్టు 15వ తేదీ సాయంత్రం నుంచి మహిళలకు స్త్రీ శక్తి పథకం ప్రారంభించారు. మొదటి రోజు 2,345 మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారు. 16న 31,522 మంది ప్రయాణం చేశారు. ఆదివారం అంచనాలకు మించి ప్రయాణికులు పెరిగారు. సుమారు 50 వేల మంది మహిళలు ప్రయాణించినట్టు జిల్లా ఆర్టీసీ అధికారి ఏలూరి సత్యనారాయణమూర్తి తెలిపారు.ఎక్కువగా సీతానగరం, పురుషోత్తపట్నం, కోరుకొండ, గోకవరం, తుని, రాజోలు, అమలాపురం, కొవ్వూరు, తాడేపల్లిగూడెం, తణుకు, ఏలూరు, జంగారెడ్డిగూడెం వైపు వెళ్లే బస్సులన్నీ కిటకిటలాడాయి. ఆదివారం రాజమండ్రి ఆర్టీసీ కాంప్లెక్స్‌లో రద్దీ పెరిగింది. వరుసగా మూడు రోజులు సెలవు కావడంతో బంధువుల ఇంటికి, సొంత ఊళ్లకు, ఇతర పనుల మీద వెళ్లిన వారంతా తిరిగి రావడంతో రద్దీ పెరిగింది. పెళ్లిళ్ల, ఇతర ఫంక్షన్లు కూడా ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు.

కలెక్టరేట్‌కు బస్ కావాలి

రాజమండ్రి హైవేలోని బొమ్మూరులో ఉన్న కలెక్టరేట్‌కు ప్రతీ సోమవారం పీజీఆర్ఎస్ కోసం జిల్లా నలుమూలల నుంచి అనేక మంది ప్రజలు వస్తారు.కానీ వారికి బస్సు సౌకర్యం లేదు. మొదట్లో బస్సులు ఒకట్రెండు నడిపినా సమయపాలన సరిగ్గా లేకపోవడంతో సమస్య అయింది. వేమగిరి వైపు నుంచి కలెక్టరేట్ మీదుగా హైవేలో కొన్ని బస్సులు నడిపితే కడియం, అనపర్తి ప్రాంతాల నుంచి వచ్చేవారికి ప్రయోజనంగా ఉంటుందని ప్రజలు చెబు తున్నారు. నిడదవోలు నియోజకవర్గం వైపు వచ్చే బస్సులు కొన్నయినా బ్యారేజీ నుంచి ధవళేశ్వరం, కలెక్టరేట్ మీదగా నడపితే ఆ ప్రాంత ప్రజలకు సౌకర్యంగా ఉంటుందనే వాదన ఉంది.

ఏజెన్సీ ప్రయాణికులకు మేలు..

జిల్లా నుంచి భద్రాచలం రోజూ 16 సర్వీసులు నడుపుతున్నారు.పాడేరు నుంచి రాజమండ్రి రెండు సర్వీసులు ఉన్నాయి. కానీ అంతరాష్ట్ర సర్వీసులకు ఉచిత ప్రయాణం లేకపోవడంతో ఏజెన్సీ ప్రజలకు ఇది నిరుప యోగంగా మారింది. అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం గమనార్హం.ఒకట్రెండు రోజుల్లో ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నట్టు ఆర్టీసీ జిల్లా అధికారి వైఎస్ఎన్ మూర్తి తెలిపారు.వాడపల్లి స్పెషల్ బస్సులకు ఉచిత ప్రయాణం కల్పిస్తూ శనివారం రాత్రి ప్రభుత్వం ఆదేశాలిచ్చినట్టు చెప్పారు.

ఉగ్ర గోదారి

8



రాజమహేంద్రవరం రోడ్ కం రైలు బ్రిడ్జి వద్ద వరద



పిఠాపురం వ్యూ

పన్నులేనివి.. 1836

పుర ఆదాయానికి భారీగా తూట్లు

ఏ జిల్లాలో నిర్మాణాలెన్ని

- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా 1836 భవనాలకు అసలే పన్నులు విధించలేదని గుర్తించారు. అత్యధికంగా కాకినాడలో 365 నిర్మాణాలు ఉండగా రూ.1.33 కోట్లు ఆదాయాన్ని కార్పొరేషన్ కోల్పోతోంది.పిఠాపురంలో 67 నిర్మాణాలకు రూ.3.65 లక్షలు, పెద్దాపురంలో 148కి రూ.6.72 లక్షలు, గొల్లప్రోలులో 24కి రూ.71 వేలు, సామర్లకోటలో 85కి 1.71లక్షలు, తునిలో 33కి రూ.1.59 లక్షలు, ఏలేశ్వరంలో 51 నిర్మాణాలకు పన్నులు వేయకపోవడంతో 1.55 లక్షల ఆదాయానికి గండిపడింది.
- తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం కార్పొరేషన్ పరిధిలో 457 భవనాలు, నిర్మాణాలకు పన్నులు విధించకపోవడంవల్ల 59.49 లక్షలు, కొవ్వూరులో 70కి రూ.1.74 లక్షలు, నిడదవోలులో 213కి రూ.6.42 లక్షలు ఆదాయాన్ని పుర సంస్థలు కోల్పోయాయి.
- డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మునిసిపాలిటీ పరిధిలో 99 నిర్మాణాలకు పన్నులు వేయకపోవడం వల్ల రూ.6.39 లక్షలు, మండపేటలో 112 నిర్మాణాలకు రూ.6.14 లక్ష లు, రామచంద్రపురంలో 52కి రూ.2.47లక్షలు, ముమ్మిడివరంలో 60 నిర్మాణాలకు పన్నులు వేయకపోవడం వల్ల రూ.1.30 లక్షల ఆదాయానికి గండిపడింది. ఇవి సర్వేలో వెలుగుచూసినవి మాత్రమే. వాస్తవంలో పిఠాపురంలో పన్నులు విధించని నిర్మాణాలు వెయ్యి వరకూ ఉండే అవకాశం ఉంది. కాకినాడ కార్పొరేషన్‌తో పాటు మిగిలిన పట్టణాల్లోనూ అదే పరిస్థితి ఉంది.

పైసలిచ్చుకో.. పనికానిచ్చుకో.. ఇది ఎక్కడైనా పురపాలక సంఘాల సిబ్బంది తీరు.. మాకు పన్ను తగ్గాలండి బాబు అని మునిసిపల్ సిబ్బంది దగ్గరకు వెళితే అదెంత పని అంటారు.. మూమూళ్లు ఇస్తే చేసి పెట్టేస్తారు.. ఇలా పురపాలక సంఘాలు, నగర పంచాయతీలు, కార్పొరేషన్లల్లో ఆస్తి, కుళాయి పన్నుల విధింపు ప్రక్రియ అస్తవ్యస్తంగా ఉంది. ఒక నిర్దిష్ట విధానం లేకపోవడం, అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో ఆదాయానికి భారీగా గండి పడుతోంది. పట్టణాలు, నగరాల్లో వార్డు సచివాలయ సిబ్బంది, మునిసిపల్ అధికారులు, సిబ్బందితో బృందాలు ఏర్పాటు చేసి జీపీఎస్ ఆధారంగా సర్వే నిర్వహిస్తే మరిన్ని లోపాలు వెలుగుచేసే అవకాశం ఉందని విశ్రాంత మునిసిపల్ అధికారులు చెబుతున్నారు.

- పైసలిచ్చుకో.. పన్ను తగ్గించుకో
- ఇంకనూ మారని పుర సిబ్బంది తీరు
- పన్నులు తగ్గించేసి.. అడ్డగోలుగా వేసేసి
- ఇష్టానుసారంగా భవనాల పన్నులు
- నగరాలు, పట్టణాల సర్వేలో వెల్లడి
- ఇది అధికారికంగా బయటపడిన లెక్క
- వాస్తవంలో 10 రెట్లు ఉండే అవకాశం
- 4,200 భవనాలకు పన్నులు తగ్గింపు
- రూ.6 కోట్లకు పైగా ఆదాయానికి గండి

(ఆంధ్రజ్యోతి-పిఠాపురం)

అంతా అడ్డగోలు వ్యవహారమే. నాటి వైసీపీ ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లకు తలొగ్గి పుర అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. కొత్త నిర్మాణాలకు పన్నులే విధించకపోగా అప్పటి వరకూ ఉన్న ఆస్తిపన్నులను సైతం కేటగిరీలు, భవనాల కొలతలు మార్చివేసి పుర ఆదాయానికి గండికొట్టారు.ప్రస్తుతం ప్రత్యేక బృందాలు చేస్తున్న సర్వేలో అధికారులు చేసిన పలు అడ్డ గోలు వ్యవహారాలు బయటపడుతున్నాయి. పన్నులు విధింపు, తగ్గింపువల్ల ఏడాదికి రూ.6 కోట్లకు పైగా పుర ఆదాయానికి గండిపడినట్టు వెలుగుచూడగా పూర్తిస్థాయిలో సర్వే నిర్వహిస్తే 10 రెట్లు పైగా ఉండే అవకాశం ఉంది. సర్వేలు, థర్డ్ పార్టీ అధికారుల బృం దాలు నిర్వహించిన తనిఖీల్లో వెలుగుచూసిన అంశాల ఆధారంగా అప్పుడు పనిచేసిన బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకునేందుకు మునిసిపల్ ఉన్నతాధికారులు సిద్ధమవుతున్నారు.

సిబ్బంది ఇష్టారాజ్యం..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా ఉన్న పురపాలక సంఘాలు, నగర పంచాయతీలు, కార్పొరేషన్లలో గృహాలు, భవనాలు, వాణిజ్య సముదాయాలు, అపార్ట్‌మెంట్ల నిర్మాణం పూర్తి కాగానే వాటిని గుర్తించి రెవెన్యూ విభాగం లోని సిబ్బంది, అధికారులు కొలతలు తీసుకుని పన్నులు విధించాలి. పలు పట్టణాలు, నగరాల్లో ఈ ప్రక్రియ సజావుగా సాగలేదు. చాలా చోట్ల కొత్త నిర్మాణాలను గుర్తించే ప్రక్రియే నిర్వహించలేదు. దీనివల్ల పుర ఆదాయానికి ఏటా భారీగా గండి పడుతోంది.అప్పటికే పన్నులు విధించిన భవనాల కొలతలు తగ్గించి చూపించడం, వాణిజ్య సముదాయాలు, షాపులు ఉన్నా వాటిని నివాసగృహాలుగా చూపించి తక్కువ పన్నులు విధించి చూపారు. ఈ లొసుగులను మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ కార్యాలయంలోని టెక్నికల్ టీమ్ గుర్తించింది.వీటన్నింటి వెనుక అప్పటి వైసీపీ నాయకులు,పుర ప్రతినిధులు ఒత్తిళ్లు ఉన్నట్టు సమాచారం.

అడ్డగోలు తగ్గింపులు

వాణిజ్య భవనాలను నివాసగృహాలుగా చూపించడం, కొలతలు తగ్గించడం, భవన పూర్తి విస్తీర్ణాలు పరిగణలోకి తీసుకోకపోవడం వంటి కారణాలతో భవనాలకు పన్నులు తగ్గించి చూపించినట్లు గుర్తించారు. దీనివల్ల 3032 అన్నిరకాల భవనాలకు సంబంధించి రూ.2.25 కోట్లు ఆదాయాన్ని పుర, స్థానిక సంస్థలు కోల్పోయాయి.దీంతో పాటు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ కార్యాలయంలోని టెక్నికల్ టీమ్ ఆన్‌లైన్‌లో పన్నుల మదింపును పరిశీలించగా 1195 నిర్మాణాలకు విస్తీర్ణం మార్పు లేకుండానే పన్నుల తగ్గించినట్టు గుర్తించారు. దీంతో వీటిపై మునిసిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు, సిబ్బందితో బృందాలు ఏర్పాటు చేసి జంబ్లింగ్ పద్ధతిలో తనిఖీలు చేశారు. ఇక్కడ మరో రూ.1.50 కోట్ల వరకూ తేడాలు గుర్తించినట్టు సమాచారం.



కోట సత్తెమ్మ ఆలయానికి భక్తుల తాకిడి


ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

నిడదవోలు, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : తిమ్మరాజుపాలెంలో వేంచేసి ఉన్న కోటసత్తెమ్మను వివిధ జిల్లాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో వచ్చి దర్శించుకున్నారు. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై ధూపహారతి, నిత్యార్చన, లలితా పారాయణం, సహస్రనామ కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి క్షీర, మహానివేదన చేశారు. తర్వాత భక్తులకు ప్రత్యేక, ఉచిత దర్శనాలు కల్పిస్తూ తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రత్యేక పూలఅలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం ఒక్కరోజే ప్రత్యేక దర్శనం ద్వారా రూ. 16,960, అన్నదానం విరాళాల ద్వారా రూ.31,740, ప్రసాద విక్రయాల ద్వారా రూ.18,700, పూజాటికెట్లు, ఇతర టికెట్ల ద్వారా రూ. 43,600 మొత్తం రూ. 1,11,000 ఆదాయం లభించినట్టు దేవస్థానం సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి వి. హరి సూర్య ప్రకాష్, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ అండ్ చైర్మన్ దేవులపల్లి రవిశంకర్ తెలిపారు.

వైభవంగా నంద మహారాజుల ఆనంద మహోత్సవం


రాధాకృష్ణుల ఉత్సవమూర్తులు

కొవ్వూరు, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణాష్టమిలో భాగంగా పట్టణంలోని లాంచీలరేవు వద్ద గల శ్రీరామానంద గౌడియామఠంలో మఠాధిపతి శ్రీభక్తి విబూద వామన మహారాజ్ ఆధ్వర్యంలో ఆదివారం నంద మహారాజుల ఆనంద మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి రాధాకృష్ణులను వివిధరకాల పుష్పాలతో విశేషంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు చేశారు. తర్వాత భక్తులకు మహా అన్న సమారాధన నిర్వహించారు. అలాగే గోష్పాదక్షేత్రంలో శ్రీమద్ భగవద్గీత మందిరంలో శివానంద దాస్ మహారాజ్ ఆధ్వ ర్యంలో కృష్ణాష్టమి వేడుకలు, నందోత్సవాన్ని నిర్వహించారు. మహాప్రసాద వితరణలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవం

గోపాలపురం, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): సత్విమర్శలతో వ్యవస్థలను గాడిలో పెట్ట గలిగే సత్తా ఒక్క జర్నలిజానికి ఉందని దేవరపల్లి సర్కిల్ సీఐ నాగేశ్వర్ నాయక్ అన్నారు. నియోజకవర్గ ముఖ్యకేంద్రమైన గోపాలపురంలో ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే వ్యవస్థాపకుడు మానికొండ చలపతిరావు చిత్రపటానికి సీఐ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే జెండాను ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గ స్థాయి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో ర్యాలీగా వెళ్లి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని చేరుకున్నారు. దీనిలో భాగంగా ఆసుపత్రిలోని రోగులకు రొట్టెలు, పండ్లు, పంపిణీ చేశారు. సీఐ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ వ్యవస్థలలో జర్నలిజం ఒక భాగస్వామ్యమన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ మనోహర్, సుబ్రహ్మణ్యం, ఆసుపత్రి సూపరింటెండెంట్ చైతన్యరాజు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

గోపాలపురంలో ... ఉట్టి వివాదం

గోపాలపురం, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): గోపాలపురంలో శనివారం రాత్రి కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. దీనిలో భాగంగా ఉట్టి కొట్టే సమయంలో ఇద్దరి వ్యక్తుల మధ్య ఏర్పడిన బేధాభిప్రాయాలు రెండు వర్గాల మధ్య వివాదానికి దారి తీసింది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఉట్టికొట్టిన నేపథ్యంలో ఇరువురు వ్యక్తుల మధ్య వాట్సాప్ వాయిస్ మెసేజ్‌ల రూపంలో గొడవ ప్రారంభమయ్యింది. దీంతో ఒక యువకుడిపై ఇంకొందరు దాడిచేశారు. నాపై దాడి చేశారంటూ సదరు యువకుడు ఆదివారం తన స్నేహితులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి అడిగేందుకు యత్నించగా వారిపై కూడా ఆదివారం రాత్రి దాడిచేయడంతో మరోసారి వివాదం చోటుచేసుకుంది. దీంతో ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. వెంటనే విషయం తెలుసుకుని అప్రమత్తమైన పోలీసులు ఇరువర్గాలను సర్దిచెప్పారు. కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్, సీఐ నాయక్‌కు సమాచారమిచ్చారు. వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలతో మాట్లాడినట్టు సమాచారం.

మునికూడలి పీఏసీఎస్ చైర్మన్‌గా సానిపిని

సీతానగరం, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) మునికూడలి పీఏసీఎస్ చైర్మన్‌గా సానిపిని వెంకట రామారావు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి రాజానగరం టీడీపీ ఇన్‌చార్జి, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. త్రిమెన్ కమిటీలో భాగంగా రామారావు అధ్యక్షుడిగా , డైరెక్టర్లుగా మల్లి వెంకట సత్యనారాయణ, పెరుగు సత్యనారాయణ నియమితులయ్యారు.

ఎడతెరిపి లేని వర్షం

● లోతట్టు ప్రాంతాలు జలమయం


వర్షం కారరణంగా వెలవెలబోయిన పట్టణంలోని మెయిన్ రోడ్డు

కొవ్వూరు, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో గడచిన 24 గంటలుగా కొవ్వూరు పట్టణం, మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దీంతో పల్లపుప్రాంతాలు జలమయమయ్యాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం సాయంత్రం వరకు పడుతూనే ఉంది. రహదారి పక్కన గుంతలు, బెర్మ్‌లతో పాటు కోర్టుప్రాంగణం, ట్రెజరీ కార్యాలయం, మెరకవీధి పెట్రోల్ బంకు వద్ద, పట్టణ పోలీస్‌స్టేషన్ వెళ్లే రహదారులు అపారిశుధ్యాన్ని తలపించింది. ఎక్కడికక్కడ డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. కోర్టు ప్రాంగణంలో నిలిచిన నీటితో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. ప్రధాన రహదారులు వెలవెలబోయాయి. పంటపొలాల్లో నిలిచిన నీటిని బయటకు తోడే పనిలో రైతులు నిమగ్నమయ్యారు.

ఆర్థిక సాయం అందజేత


నాగ మునీశ్వరరావుకు సాయం అందజేస్తున్న వెంకటేశ్వరరావు, తదితరులు

పెరవలి, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : కానూరు అగ్రహారంలో వివిధ సంఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులను బీజేపీ నేతలు ఆదివారం వెళ్లి పరామర్శించారు. ఇటీవల గుండెపోటుతో అంగడి సూర్యనారాయణ, రోడ్డుప్రమాదంలో లంకే దుర్గాప్రసాద్, దవులూరి సుబ్రహ్మణ్యం, విద్యుత్‌షాక్‌కు గురై పల్లా దానయ్య మరణించారు. వీరిని పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ. ఐదు వేలు చొప్పున రంగా వెంకటేశ్వరరావు సాయం అందించారు. అలాగే అనారోగ్యానికి గురైన నాగ మునీశ్వరరావుకూ సాయం అందించారు. బీజేపీ నేతలు సింహాద్రి సత్యనారాయణ, రంగనీడి గంగాధర్, లీలా కృష్ణ, కలిదిండి శివ ప్రసాద్‌రాజు, తోరం జయ శ్రీనివాస్, కట్టుంగ అచ్చియ్య, భాస్కరరావు, నిడమర్తి రామచంద్రరావు పాల్గొన్నారు.

ఆరుగురు జూదరులపై కేసు

కొవ్వూరు, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): పేకాటాడుతున్న ఆరుగురిపై కేసు నమోదు చేసినట్టు కొవ్వూరు రూరల్ ఎస్ఐ కె.శ్రీహరి రావు తెలిపారు. పెనకనమెట్ట గ్రామ శివారులో ఆదివారం డబ్బులు పెట్టి కోత బంతి ఆడుతున్నారని సమాచారం రావడంతో ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి దాడిచేశారు. ఇందులో గంపల చిన్నబాబు, మరో ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ. 1550 నగదు, 52 పేక ముక్కలు స్వాధీనపర్చుకుని కేసు నమోదు చేశారు.

పార్టీలో కష్టపడే వారికి .. పదవుల్లో ప్రాధాన్యత : ఎమ్మెల్యే మద్దిపాటి


త్యాజంపూడి సొసైటీ చైర్‌పర్సన్, సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి

దేవరపల్లి, ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): పార్టీలో కష్టపడే వారికి పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. త్యాజంపూడిలో వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిమెన్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం జరిగింది. ఇందులో చైర్‌పర్సన్‌గా కోడూరి వెంకటరత్నం, సభ్యులుగా చిటికన రామకృష్ణ, దావాల శ్రీనివాస్‌తో ఎమ్మెల్యే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలుచేయడం జరుగుతుందని తెలిపారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సువర్ణరాజు మాట్లాడుతూ త్యాజంపూడి నియోజకవర్గంలోనే జనసేన పట్టున్న గ్రామమని పేర్కొన్నారు. అనంతరం ఎన్‌టీఆర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామ టీడీపీ అధ్యక్షుడు అక్కిన భూపతిరావు, కొయ్యలమూడి చినబాబు, ఆదిరెడ్డి రాంబాబు, ఎంపీటీసీ తాళ్ల వెంకటరత్నం, నీటి సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, కూటమి నాయకులు బళ్లా సూర్యచక్రం, కొయ్యలమూడి సుధారాణి, యర్నగూడెం సొసైటీ అధ్యక్షుడు పెనుమత్స సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రిని కలిసిన ఎమ్మెల్యే


శ్రీనివాసవర్మను సత్కరిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. భీమవరంలో పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. కొవ్వూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

సుందరేశ్వరస్వామికి లక్ష బిల్వార్చన


లక్ష బిల్వార్చన చేస్తున్న పండితులు

కొవ్వూరు, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో వేంచేసియున్న శ్రీబాలా త్రిపుర సుందరి సమేత సుందరేశ్వరస్వామి ఆల యంలో ఆదివారం అర్చకుడు మానేపల్లి శ్రీనివాసశాస్త్రి పర్యవేక్షణలో సుందరగణేష్ ఆధ్వర్యంలో లక్షపత్రి పూజను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విఘ్నేశ్వర పూజ, మహన్యాసం, పంచామృతాభిషేకం, బాలాత్రిపు సుందరి అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. దేవతామూర్తులను విశేష అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థి తపస్విరెడ్డికి ప్రశంసాపత్రం

నిడదవోలు, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): నిడదవోలు పట్టణానికి చెందిన 8వ తరగతి విద్యార్థి తపస్వీ రెడ్డి ఉత్తరప్రదేశ్‌కు చెందిన వుడాన్ యూత్ క్లబ్ అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 12వ తేదీన ఆన్‌లైన్‌లో నిర్వహించిన గ్లోబల్ పోస్టు కార్డు రైటింగ్ కాంపిటీషన్ - 2025కు ఎంపికయ్యాడు. ఆయన పంపించిన సందేశం ఎంపిక కావడంతో ఆన్‌లైన్‌లో ప్రసంశాపత్రం అందజేశారు. దీంతో ఎంఈవో పి.గురుమూర్తి, తదితరులు విద్యార్థిని అభినందించారు.

పూర్వ దివ్యాంగ విదార్థికి ఆర్థిక సాయం అందజేత


దూబచర్లలో సహాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

నల్లజర్ల, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): దూబచర్ల హైస్కూల్‌లో వారంతా 1995 నుంచి 2000 వరకు కలిసి పదోతరగతి వరకు చదువుకున్నారు. అయితే అందరూ వివిధ స్థానాల్లో స్థిరపడ్డారు. వీరిలో దూబచర్ల గాంధీ కాలనీకి చెందిన దివ్యాంగుడు రాజ్‌కుమార్ ఆర్థిక ఇబ్బం దులు, అతని కుమార్తె నిత్యశ్రీకి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న తోటి విద్యార్థులంతా కలిసి రూ. లక్ష ఆదివారం అందజేశారు. అలాగే నిత్యవసరాలు సైతం అందించారు.

నేడు కంటి వైద్యశిబిరం

ఉండ్రాజవరం, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): ఉండ్రాజవరంలోని బౌద్ధధమ్మపీఠంలో సోమవారం ఉచిత కంటివైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు పీఠాధిపతి అనాలయో ఆదివారం తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచితంగా పరీక్షలు చేసి, మందులను కూడా ఉచితంగా అందిస్తామని చెప్పారు. అలాగే అర్హులైన వారికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేస్తామన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్నవారికి కంటిశస్త్రచికిత్సలు చేయిస్తామన్నారు.

నరసింహారావుకు అభినందనలు


మంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న నరసింహారావు (ఫైల్)

చాగల్లు, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): చాగల్లుకు చెందిన పీసీ నరసింహారావు దొమ్మేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్టుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ ఫార్మసిస్టు అవార్డును మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి చేతులమీదుగా శుక్రవారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం చాగల్లులో ఆయన్ని అభిమానులు, పలువురు గ్రామపెద్దలు అభినందించారు.

గంజాయి స్మగ్లర్ అరెస్ట్

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరానికి చెందిన గంజాయి స్మగ్లర్‌ను నెల్లూరు పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నెల్లూరు నుంచి పోలీస్ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు వివరాల్లోకి వెళితే.. నెల్లూరు బాలాజీనగర్ పీఎస్ పరిధిలో ఒక కారులో గంజాయిని తరలిస్తున్నట్టుగా పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు అక్కడి పోలీసులుస్మగ్లర్లను పట్టుకునే ప్రయత్నం చేశారు. అయితే అతను సినీ ఫక్కీలో కారుతో పోలీసులను ఢీకొట్టి పారిపోతుండగా బాలాజీనగర్ సీఐ సాంబశివరావు రెండు రౌండ్లు కా ల్పులు జరిపి నిందితుడ్ని అదుపులోకి తీసు కుని 22 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు అయిన నిందితుడు రాజమండ్రికి చెందిన బీకర ప్రకాష్ అలియాస్ సూర్యప్రకాష్‌గా అక్కడి పోలీసులు గుర్తించారు. కానిస్టేబుల్ ఫిరోజ్‌కు గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. నిందితుడు ప్రకాష్ ఎవరనేదానిపై స్థానిక పోలీసులు విచారణ చేపట్టినట్టు తెలిసింది.

రైతు సంక్షేమమే ధ్యేయం

●ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి

● రైతులతో కలిసి ట్రాక్టర్ ర్యాలీ


ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం రూరల్ / కడియం, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. రైతులఖాతాల్లో ఇటీవల అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధులు జమయిన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆదివారం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో వందలాది మంది రైతులతో ట్రాక్టర్ ర్యాలీని ఎమ్మెల్యే గోరంట్ల నిర్వహించారు. కడియంలో ప్రారంభమైన ఈ ర్యాలీ వేమగిరి, ధవళేశ్వరం, ఐఎల్‌టీడీ జంక్షన్, కోటిపల్లి బస్టాండ్, స్టేడియం రోడ్డు, మోరంపూడి హుక్కుంపేట, బొమ్మూరు వరకు భారీ ర్యాలీగా సాగింది. గోరంట్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అన్నదాత సుఖీభవ మొదటి విడత నిధులు విడుదల చేశామని, రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు కలిపి సంవత్సరానికి రైతుల ఖాతాల్లోకి రూ.20 వేలు జమతాయని చెప్పారు.

అనుకోని అతిథిగా మంత్రి లోకేశ్


ర్యాలీలో పాల్గొన్న మంత్రి లోకేష్

ట్రాక్టర్ ర్యాలీ ముంగిపులో అనుకోని అతిథిగా మంత్రి నారా లోకేశ్ వచ్చారు. ర్యాలీ ముగుస్తున్న సమయంలో అటుగా వెళ్తున్న లోకేశ్ కాన్వాయ్ ఆగి గోరంట్లను కలిసి ముచ్చటించారు. ఇంతటి వర్షంలో స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ ర్యాలీ చేసిన గోరంట్ల స్ఫూర్తిని ప్రశంసించారు. టీడీపీ హెల్త్‌వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవిరామ్ కిరణ్, ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్, వైస్ చైర్మన్ బోడపాటి గోపి, వెలుగుబంటి రఘురాం, మత్సేటి ప్రసాద్, అన్నందేవుల చంటి, మార్గాని సత్యనారాయణ, వాసిరెడ్డి రాంబాబు, మజ్జి పద్మావతి, కురుకూరి కిషోర్, నున్న కృష్ణ, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, ఆదిమూలం సాయి, నిమ్మలపూడి రామకృష్ణ పాల్గొన్నారు.

కదిలిన డొంక

» కొలిక్కి వస్తున్న భాస్కర్‌నగర్ లేఅవుట్ అక్రమాలు
» సుమారు క్రాస్‌బిట్లు 24 పాట్ల వరకూ అధికారులు స్వాధీనం చేసుకునే అవకాశం
» మరో 17 తప్పుడు రిజిస్ట్రేషన్లుగా విజిలెన్స్ ధ్రువీకరణ
» ఆయా సొసైటీలలో ప్రభుత్వ స్థలాలుగా బోర్డు పెట్టే యోచన


రాజమహేంద్రవరంలోని సీటీఆర్ఐ సమీపంలో ఉన్న భాస్కర్‌నగర్ లేఅవుట్

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

రాజమహేంద్రవరంలోని సీటీఆర్ఐ సమీపం లోని భాస్కర్‌నగర్ లేఅవుట్‌లో భూమాఫియాకి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఝలక్ ఇచ్చారు. అక్కడి అక్రమాల గుట్టు విప్పారు.త్వరలో ఇక్కడ 24 క్రాస్ బిట్లు, 17 సైట్లలో ఇది ప్రభుత్వ స్థలమనే బోర్డులు పెట్టనున్నారు. ఇవి ప్రభుత్వ స్వాధీనంలోకి రానున్నాయి. కాని ఒకరిద్దరు ఇంకా కోర్టు లిటిగేషన్లతో కాలయాపన చేసే ప్రయత్నాలు చేయడం గమనార్హం. అయినా జిల్లా కలెక్టర్ ఈ అక్రమాలను అరికట్టడానికి కృత నిశ్చయంతో ఉన్నారు. రాజమహేంద్రవరం నడి బొడ్డున సీటీఆర్ఐ ప్రాం తంలోని భాస్కరనగర్ లోని 1975 నాటి రాజ మండ్రి పబ్లిక్ సర్వెంట్ కోపరేటివ్ బిల్డింగ్ సొసై టీ స్థలాలు మాఫియా గుప్పిట్లోకి పోయాయి. దీని కి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. రాజమండ్రిలోని పబ్లిక్ సర్వెంట్స్ కోసం 1968లో ప్రభుత్వం మా ర్కెట్ విలువ(సబ్ రిజిస్ట్రార్ వాల్యూ) ప్రకారం 32.09 ఎకరాలు కొనుగోలు చేసింది. ఈ సర్వే నెంబర్లు 111, 114,117, 118,119, 120, 121/1, 122/1, 135గా ఉన్నాయి. ఈ స్థలాలు పొందడం కోసం రాజమండ్రి పబ్లిక్ సర్వెంట్ కోపరేటివ్ సొసైటీ ఏర్పడింది. 1975లో ఈ భూమిని 274 ప్లాట్లుగా కేటాయించింది. మరో క్రాస్ బిట్లు 24 కూడా ఉన్నాయి. ఈ స్థలాలు పొందడానికి లబ్ధిదారుడు ప్రభుత్వ ఉద్యోగిగా ఉండాలి. కనీసం 21 ఏళ్ల వయస్సు ఉండాలి. చాలా మంది రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. కొందరు



చేయించుకో లేదు. కొందరికి 2నుంచి 3 ప్లాట్లు కూడా కేటా యించారు. కానీ అధికారికం గా రిజిస్ట్రేషన్ ఒక ప్లాటికే జరిగింది. దీనితో భూమా ఫియా కన్నుపడింది. ఆక్ర మించుకోవడం, వేరే వారికి అమ్మేయడం ఇలా చాలా ప్లా ట్లు ఇప్పటికి మూడు నాలుగు చేతులు మారాయి. ఇది పెద్ద వివాదం కావడంతో గతంలో విజిలెన్స్ విచారణ కూడా జరిపి నివేదిక ఇచ్చింది. అంత కుముందు ఈ సొసైటీ సభ్యులు ఎవరూ లేకపోవడంతో సహకార శాఖకు చెందిన అసిస్టెంట్ రిజిస్ట్రార్ స్థాయి అధికారిని ప్రభుత్వం ఇక్కడ లిక్విడేటర్‌గా నియమించి, వీటిని రక్షించే బాధ్య తను అప్పగించింది. కానీ పరిస్థితిలో ఏ మార్పు లేదు. అన్యాక్రాంతం జరుగుతూనే ఉంది. గతం లో ఓ లిక్విడేటర్ ఓ ఆసామి పేర కేటాయించ డం తాజాగా వివాదాస్పదమైంది. తర్వాత వచ్చి న లిక్విడేటర్ వీటిని వెరిఫికేషన్ చేసి రిపోర్టు ఇవ్వాలి. మొత్తం 274 ప్లాట్లలో 171 జన్యూన్‌గా ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. 17 ప్లాట్లు అన్యాక్రాంతమైనట్టు అధికారులు అప్పట్లో గుర్తించారు. తప్పుడు రిజిస్ట్రేషన్లు జరిగినట్టు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ధ్రువీకరించింది. మరో 78 ప్లాట్లను వెరిఫికేషన్ చేయవలసి ఉంది. ఏ శక్తులు పనిచేస్తున్నాయో కానీ, వెరిఫికేషన్ కూడా జాప్యమవుతోంది. ఈ నేపథ్యంలో ఆంధ్రజ్యోతి ఈ అక్రమాలను వెలుగులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రశాంతి అధికారిక కమిటీలు నియమించి పలు దఫాలు సర్వే చేయించారు. ఐదు డివిజన్లుగా విభజించి మొత్తం ప్లాట్లు వెరిఫికేషన్ చేయించారు. గతంలో ఎవరో మాయంచేసిన రికార్డులను కూడా సబ్- రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ఒక్కొక్కటి బయటకు తీశారు. ఆరు ప్లాట్లు ఒకరికే రిజిస్ట్రేషన్ చేసిన ఉదంతంపై కోర్టులో కూడా విచారణ జరిగింది. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇక్కడి భూలావాదేవీలకు సంబంధించిన రికార్డులను సమగ్రంగా పరిశీలన చేశారు. త్వరలో జిల్లా కలెక్టర్ ప్రశాంతితో సహకార శాఖ, ఇతర ఎంక్వయిరీ అధికారులు సమావేశం కానున్నారు. ఎవరివీ కానివిగా తేలిన వాటిని స్వాధీనం చేసుకునే నిర్ణయం ఈ సమావేశంలో తీసుకునే అవకాశం ఉంది.

ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

● ధవళేశ్వరం వద్ద పెరుగుతున్న నీటి మట్టం

● 4,84,214 క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల


రాజమహేంద్రవరం పుష్కర్‌ఘాట్ వద్ద గోదావరి ప్రవాహం

ధవళేశ్వరం, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): ఎగువ నుంచి వస్తున్న వర ద నీటితో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. తెలంగాణ పరివాహకంలోని కడెం, శ్రీపాదయల్లె ంపల్లి ప్రాజెక్టుల నుంచి విడుదల చేసిన వరద నీటితో కాళేశ్వరం, పేరూరు వద్ద నీటి మట్టం పెరుగుతూ గోదావరికి చేరుతుంది. దీంతో తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. ఎగువను ంచి వస్తున్న వరద నీటిని అంచనా వేస్తూ ధవళేశ్వ రం వద్ద కాటన్ బ్యారేజ్ గేట్లను మరింత పైకి ఎత్తి వరద ప్రవాహాన్ని దిగువకు విడుదల చేస్తూ గోదావరి బేసిన్‌ను ఖాళీ చేస్తున్నారు. ఆదివారం సాయంత్రానికి బ్యారేజ్ 175 గేట్లను 1.5మీటర్ల మేర పైకి ఎత్తి 4,84,214 క్యూసెక్కులను సముద్రంలోకి వదిలివేస్తున్నారు. దీంతో గోదావరి నీటి మట్టం 9.80 అడుగులుగా న మోదైంది. డెల్టా పరిధిలో విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల వ్యవసాయ అవసరాలకు నీటి విడుదలను మరిం త తగ్గించారు. తూర్పుడెల్టా కాలువకు 1500 క్యూసెక్కు లు, మధ్యడెల్టా కాలువకు 200 క్యూసెక్కులు, పశ్చిమడెల్టా కాలువకు 500క్యూసెక్కులు చొప్పున 2200క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఎగువున భద్రాచలం వద్ద క్రమంగా పెరుగుతున్న నీటి మట్టం ఆదివారం సాయంత్రానికి 33.70 అడుగులకు చేరుకుంది. నీటి మట్టం మరో 5 అడుగులకు పెరగవచ్చని అధికారుల అంచనా. కొవ్వూరు వద్ద కూడా ఇదే పరిస్థితి ఉంది.